WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భటై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 233 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 20 ఆగస్టు 2025 | వెల : 2-00



## మనసున్న వారి కోసమే పీ4

- అమలును 3 నెలలకోసారి మదింపు చేస్తాం
- ఆడబిడ్డల ఆర్థిక అభివృద్ధికే పథకాలు
- పీ4 ప్రారంభ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు ఎవరినీ బలవంతం చేయడం లేదు
- ఇది మనసున్న వారి కోసం ఏర్పాటుచేసిన పథకం



**స్వర్ణసాగరం అమరావతి**

పీ4 కింద హెచ్‌సీఎల్ తనను దత్తత తీసుకుని, శిక్షణ ఇచ్చి... ఉద్యోగం ఇప్పించిందని గద్గద స్వరంతో చంద్రబాబుకు వివరిస్తున్న షేక్ పావని. చిత్రంలో వేమూరి రవి, పీయూష్ కుమార్, బంగారు కుటుంబ సభ్యులు మానవత్వంతో పనిచేద్దాం అంతా ఏదో ఒకరోజు చనిపోయేవాళ్లమే. ఎవరూ శాశ్వతం కాదు. అలా ఉంటామనుకుంటే భ్రమలో ఉన్నట్లే. కొందరు జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటారు. మరికొందరు దుర్వినియోగం చేసుకుంటారు. మనకేమీ పాస్‌పోర్టు లేదు. ఎంత సంపాదించినా దాన్ని ఇక్కడ వదిలిపెట్టి పోవాల్సిందే. అందుకే చనిపోయాక కూడా పదిమంది గుర్తుంచుకునేలా పనిచేయాలి. దాని కోసమే మానవజన్మ. అదే శాశ్వతం.. మానవత్వంతో పనిచేద్దాం. పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు ఎవరినీ బలవంతం చేయడం లేదని.. ఇది మనసున్న వారి కోసం ఏర్పాటుచేసిన పథకమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'పీ4పై ఉగాది రోజున సంకల్పం తీసుకున్నాం. ఇప్పుడు పూర్తిస్థాయిలో అమలు ప్రారంభించాం. పీ4 అమలుపై ఇకపై రోజూ సమీక్షిస్తాం. మూడు నెలలకోసారి మదింపు చేస్తాం. ఎవరెలా పనిచేశారో తెలుసుకుంటాం' అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 13,40,697 బంగారు కుటుంబాలు ఎంపికయ్యాయని.. 1,41,977 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. మంగళగిరిలోని కన్వెన్షన్ కేంద్రంలో మంగళవారం ఆయన పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలన్నీ ఆడబిడ్డల

- మిగతా 3లో



## సునీత దంపతులపై కేసు కొట్టివేత

- సీబీఐ అధికారి రాంసింగ్‌కూ సుప్రీంలో ఊరట
- చట్టాన్ని దుర్వినియోగ పరచడానికే కేసంటూ ఆగ్రహం
- వివేకా కేసులో నిందితుల కస్టోడియల్ విచారణ,
- బెయిళ్ల రద్దుపై మీ అభిప్రాయం తెలపండి
- తదుపరి దర్యాప్తు అవసరమా? లేదా? చెప్పండి
- సీబీఐని ఆదేశించిన సర్వోన్నత న్యాయస్థానం
- అవినాశ్‌రెడ్డి బెయుల్ రద్దు చేయండి: లూథ్రా
- గుండెపోటు అంటూ పెద్ద డ్రామాలాడారు: సీబీఐ
- ఆ డ్రామాలకు స్వస్తి చెబుతామన్న ధర్మాసనం

వివరాలు 2లో..

## నెహ్రూ వల్ల రెండు సార్లు దేశ విభజన

- సింధూ నది జలాల ఒప్పందంతో భారత్‌కు తీవ్ర నష్టం
- 80 శాతం జలాలను పాకిస్తాన్‌కు అప్పగించారు
- నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను సరి చేస్తున్నాం
- ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- సి.పి.రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుందామని.. సహకరించాలని విపక్షాలకు విజ్ఞప్తి

2లో



## ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**విపక్ష పార్టీల ఏకగ్రీవ నిర్ణయాన్ని ప్రకటించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే**



- ఇండియా కూటమి అభ్యర్థిగా ఎంపిక
- ఈ ఎన్నిక 'సైద్ధాంతిక యుద్ధం' అంటూ అభివర్ణన
- ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయమని వ్యాఖ్య
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ పడనున్న సుప్రీం మాజీ జస్టిస్
- నేడు నామినేషన్లు దాఖలు చేయనున్న అభ్యర్థులు... సెప్టెంబర్ 9న ఎన్నికలు
- వ్యవసాయ కుటుంబంలో జన్మించి న్యాయ కోవిదుడిగా ఎదిగిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం ఆయన స్వగ్రామం

2లో

## శ్రీకాంత్‌కు పెరోల్‌పై విచారణ చేయిస్తాం

- తప్పు జరగలేదని అనడం లేదు..
- తెలిసిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం
- అరుణ వెనక ఉన్నదెవరో తేలుస్తాం
- హోంమంత్రి అనిత వెల్లడి




**స్వర్ణసాగరం అమరావతి**

హత్య కేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన కరడుగట్టిన నేరగాడు శ్రీకాంత్‌కు పెరోల్ ఎలా మంజూరైంది? దీని వెనక ఉన్నదెవరు? ఇందులో ఎంతమంది పోలీసు అధికారులు భాగస్వాములయ్యారు? అనే దానిపై విచారణ జరుగుతోందని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. నాలుగైదు రోజుల్లో నివేదిక అందుతుందని, దీని వెనుక ఏ స్థాయి అధికారులున్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెరోల్ వచ్చాక.. అతను కరడుగట్టిన నేరగాడని తెలిసి దాన్ని వెంటనే రద్దు చేసి జైలుకు పంపించామని పేర్కొన్నారు. అతడికి సంబంధించి ఆసుపత్రి వ్యవహారంలో ఎస్కార్ట్ అధికారి తప్పిదం ఉన్నట్లు గుర్తించామని, దానిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సచివాలయంలో ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 'అవసరాలున్నప్పుడు ఎవరైనా ప్రజాప్రతినిధుల్ని ఆశ్రయిస్తారు. కొన్నిసార్లు వారు అన్నింటినీ పరిశీలించలేకపోవచ్చు. శ్రీకాంత్‌కు

- మిగతా 3లో

## పత్తి దిగుమతిపై సుంకం రద్దు



- 2022లో పొడుగు పింజ పత్తిపై వేసిన 11% పన్ను సెప్టెంబరు 30 వరకు నిలుపుదల
- వస్త్ర పరిశ్రమ విజ్ఞప్తి మేరకు కేంద్రం నిర్ణయం
- ట్రంప్ 50% బాదుడుతో కుదేలైన పరిశ్రమ
- సుంకాలపై అమెరికాతో చర్చలు తేలేవరకు పత్తిపై దిగుమతి పన్ను లేనట్లేనని అంచనా

2లో



## ఒక్కరోజే 30 సెంటీమీటర్ల వాన

- ముంబైలో స్తంభించిన రైలు, రోడ్డు, విమాన సర్వీసులు
- వరద నీళ్లలోనే తేలియాడిన కార్లు
- రాష్ట్రవ్యాప్తంగా 10 మంది మృతి, ముగ్గురు గల్లంతు
- లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు

2లో

# సునీత దంపతులపై కేసు కొట్టివేత



స్వర్ణసాగరం న్యూఢిల్లీ

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ అధికారి రాంసింగ్‌లకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదు ఆధారంగా వారిపై పులివెందుల పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ కేసులను క్వాష్ చేస్తున్నట్లు (కొట్టివేత) ప్రకటించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయడం సరికాదని వ్యాఖ్యానించింది. వివేకా హత్య కేసులో దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఇంకొందరి ప్రమేయం ఉందని చెప్పాలంటూ తనను సునీత, రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ అధికారి రాంసింగ్ బెదిరించారని కృష్ణారెడ్డి.. రాంసింగ్ తనపై దౌర్జన్యం చేశారని నిందితుడు గజ్జెల ఉదయకుమార్‌రెడ్డి చేసిన ఫిర్యాదుల ఆధారంగా పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారని.. తమకు అన్యాయం జరిగిందని చెబితే.. అక్రమంగా తమపైనే కేసులు పెట్టారని.. వాటిని కొట్టివేయాలని ఆ ముగ్గురూ దాఖలుచేసుకున్న పిటిషన్లను, హత్య కేసులో నిందితులు వైఎస్ అవినాశ్‌రెడ్డి, డి.శివశంకర్ రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి సహా నిందితులందరి బెయిల్ రద్దు చేయాలంటూ సునీతారెడ్డి, సీబీఐ దాఖలు చేసిన పిటిషన్లను.. అన్నిటినీ కలిపి సుప్రీంకోర్టు విచారిస్తోంది. మంగళవారం జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం వీటిపై విచారణ జరిపింది. సునీతా రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు, ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ, నిందితుడు గంగిరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు.

వివేకా హత్య తీరు అత్యంత దారుణమని, పాశవికంగా చేశారని, ఈ కేసులో దోషులకు మరణశిక్ష పడే అవకాశం ఉందని ఎస్వీ రాజు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హత్య జరిగిన తీరు చూస్తే నిందితులు రెండేళ్లు, ఐదేళ్లు బెయిల్ రాకుండా జైలులో ఉండడం పెద్ద విషయమేమీ కాదన్నారు. వివేకాను హత్య చేసిన తర్వాత ఆధారాలు చెరిపివేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం వంటివి నిరూపితమయ్యాయని తెలిపారు. ముందేమో గుండెపోటు అని, తర్వాతేమో రక్తపు వాంతులని ప్రచారం చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఇవన్నీ తదుపరి దర్యాప్తులో బయటికి వచ్చాయని వెల్లడించారు.

**కావాలనే ఆ ముగ్గురిని ఇరికించారు: లూథ్రా**

సునీత దంపతులతో పాటు సీబీఐ అధికారి రాంసింగ్‌పైనా కుట్ర పూరితంగా కేసు నమోదు చేశారని లూథ్రా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అహ్మదీ కొన్ని కీలక వివరాలను కోర్టు ముందు ఉంచారు. గత ప్రభుత్వ హయాంలో 2023 డిసెంబరు 15న వివేకా పీఏ కృష్ణారెడ్డితో ఫిర్యాదు చేయించి సునీత, రాజశేఖర్‌రెడ్డి, రాంసింగ్‌ను కావాలనే కేసులో ఇరికించారని, పులివెందుల స్టేషన్‌లో వారిపై ఎఫ్ఐఆర్ కట్టారన్నారు. లూథ్రా వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ముగ్గురిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను క్వాష్(కొట్టివేత) చేస్తున్నట్లు వెల్లడించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయడానికే వారిపై కేసులు పెట్టారని అభిప్రాయపడింది. వివేకా హత్య కేసులో ఎంపీ అవినాశ్ రెడ్డే మాస్టర్ మైండ్ అని లూథ్రా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. “వివేకా హత్య కేసును మొదటి నుంచీ తప్పుదారి పట్టించేందుకు అవినాశ్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు నిర్దిష్టమైన గడువు విధించినందువల్లే దర్యాప్తును ముగించినట్లు సీబీఐ చెబుతోంది. ఈ కేసులో మరింత దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉంది. మరిన్ని నిజాలు బయటికి రావాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులెవరో తేల్చాల్సిన అవసరం ఉంది. ఈ కేసులో మరికొందరి పాత్ర ఉన్నట్లు సీబీఐ చార్జిషీటులో స్పష్టం చేసింది. హైకోర్టులోనూ తెలిపింది. అలాంటప్పుడు అర్ధంతరంగా దర్యాప్తును ఎలా ముగిస్తారు? నిందితులు సాక్షులను బెదిరిస్తున్నారు. సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారు. అప్రూవర్ దస్తగిరి జైలులో ఉన్నప్పుడు నిందితుడు శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి జైలుకెళ్లి బెదిరించారు. దీనికి సంబంధించిన ఫొటో సాక్ష్యాలు, ప్రత్యక్ష సాక్షులు ఉన్నారు. అవినాశ్‌రెడ్డి బయటే ఉంటే కేసును ప్రభావితం చేస్తారు. వాస్తవాలు వెలుగులోకి రాకుండాచూస్తారు. గతంలో కేసును ఆయన పక్కదారి పట్టించారనడానికి ఎన్నో సాక్ష్యాలు, రుజువులు ఉన్నాయి.

ఇవన్నీ పరిశీలించి అవినాశ్ రెడ్డి సహా నిందితుల బెయిల్ రద్దు చేయాలి.” అని కోరారు. సునీత, రాజశేఖర్‌రెడ్డి, రాంసింగ్‌లపై కుట్రపూరితంగా కేసులు దాఖలు చేశారని, ఇదే విషయంపై ప్రస్తుత ఏపీ ప్రభుత్వం క్లోజర్ రిపోర్టులో అన్ని విషయాలను సమగ్రంగా స్పష్టం చేసిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అవినాశ్‌రెడ్డి బలవంతం వల్లే ఆ ముగ్గురిపై కేసులు పెట్టినట్టు విచారణలో పోలీసులు తెలిపారన్నారు. సునీత దంపతులతోపాటు రాంసింగ్‌పై దాఖలైన కేసు వివరాలను అహ్మదీ కోర్టుకు వివరించారు.

**తదుపరి దర్యాప్తు అవసరమా? లేదా? చెప్పండి : బెంచ్**

వివేకా హత్య కేసులో సుమారు గంటకు పైగా సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా తదుపరి దర్యాప్తు అవసరమా? లేదా? అనేది చెప్పాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగైతే ఎందుకు అవసరం అనేది కూడా స్పష్టంగా తెలియజేయాలని సూచించింది. అలాగే, దర్యాప్తులో భాగంగా నిందితుల కస్టోడియల్ విచారణ అవసరమా? లేదా? అనేది కూడా చెప్పాలని ప్రశ్నించింది. నిందితుల్లో ఎంతమంది బెయిల్ రద్దు చేయాలో కూడా తెలియజేయాలని తెలిపింది. అయితే, ప్రతిదానికీ ఎందుకు? ఏమిటి? అనేది స్పష్టంగా చెప్పాలని ఆదేశించింది. ఈ సందర్భంగా వివేక హత్య కేసు డ్రామాకు స్వస్తి చెబుతామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది.

# నెహ్రూ వల్ల రెండు సార్లు దేశ విభజన

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

దివంగత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సొంత ప్రతిష్ట పెంచుకోవడానికి దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడ్డారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. పాకిస్తాన్‌తో నెహ్రూ కుదుర్చుకున్న సింధూ జలాల ఒప్పందంతో మనకు పూడ్చలేని నష్టం జరిగిందన్నారు. అప్పటి మంత్రివర్గాన్ని గానీ, పార్లమెంట్‌ను గానీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఈ ఒప్పందంపై ఆమోదముద్ర వేశారని విమర్శించారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎన్డీఏ ఎంపీలకు మోదీ పిలుపునిచ్చారు. దేశానికి.. ప్రధానంగా రైతన్నలకు నష్టం చేకూర్చేలా నెహ్రూ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిపివేశామని గుర్తుచేశారు. నెహ్రూ నిర్వాకం వల్ల రెండుసార్లు దేశ విభజన జరిగిందన్నారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో భారత్‌ను విభజించారని, సింధూ నదిని ముక్కలు చేసి దేశాన్ని మరోసారి విభజన తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. అధికార ఎన్డీయే తరఫున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సి.పి.రాధాకృష్ణన్‌ను ప్రధాని మోదీ మంగళవారం ఎన్డీయే ఎంపీలకు పరిచయం చేశారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ఆధ్వర్యంలో రాధాకృష్ణన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ ఏం చెప్పారంటే...

**రాద్ధాంతం ఎందుకని దబాయింపు**

“సింధూ నదిలో 80 శాతానికి పైగా నీటిని పాకిస్తాన్‌కే అప్పగించారు. మన రైతులను దగా చేశారు. అప్పటి



జనసంఘ్ ఎంపీ అటల్ బిహారీ వాజ్‌పేయి సహా పలువురు పార్లమెంట్ సభ్యులు నెహ్రూ నిర్ణయాన్ని తప్పుపట్టారు. నిరసన వ్యక్తంచేశారు. దీనిపై పార్లమెంట్‌లో రెండు గంటలపాటు చర్చ జరిగింది. కొన్ని బకెట్ల నీరు పోతే రాద్ధాంతం ఎందుకని నెహ్రూ దబాయించారు. పైగా లద్దాఖ్‌లో మన భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంటే చూసీచూడనట్లు వదిలేశారు. అక్కడ గడ్డి పరక కూడా పెరగదని వ్యంగ్యంగా మాట్లాడారు. చేసిన పొరపాటును నెహ్రూ కొన్నిరోజులకు ఒప్పుకున్నారు. సింధూ నది జలాల ఒప్పందం కుదుర్చుకుంటే పాకిస్తాన్‌తో ఇతర సమస్యలు పరిష్కారం అవుతాయని భావించానని, కానీ, అలా జరగలేదని ఒక సహచరుడితో అన్నారు. నెహ్రూ హయాంలో చేసిన తప్పిదాలను సరి చేస్తున్నాం” అని అన్నారు.

**సరిపడా విదేశీ మారకద్రవ్య నిల్వలు**

“ఎస్‌అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ సంస్థ ఇండియా క్రెడిట్ రేటింగ్‌ను ఇటీవల అప్‌గ్రేడ్ చేసింది. మన ఆర్థిక వ్యవస్థ ప్రగతికి ఇదొక నిదర్శనం. దీనివల్ల మన దేశానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయి. జీఎస్టీలో తదుపరి తరం సంస్కరణలు తీసుకొస్తామని,

**జీఎస్టీ రేట్లను సరళీకృతం చేస్తామంటూ**

ఎర్రకోట నుంచి చేసిన ప్రకటనను స్టాక్‌మార్కెట్ స్వాగతించింది. సెన్సెక్స్ వరుసగా రెండు రోజులు ర్యాలీ చేసింది. మన ఆర్థిక వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉంది. ప్రపంచంలోని అత్యంత రద్దీ ఎయిర్‌పోర్టుల్లో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ కూడా ఉంది. విదేశీ మారకద్రవ్య నిల్వలకు ఢోకా లేదు. సరిపడా నిల్వలు మన దగ్గర ఉన్నాయి” అని అన్నారు.

**రాజకీయాలతో రాధాకృష్ణన్ ఆడుకోలేదు**

“ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడం హర్షణీయం. ఆయన ఎంతో నిరాడంబరంగా జీవిస్తారు. దశాబ్దాలుగా ప్రజాసేవకు అంకితమయ్యారు. క్రీడల్లో ఆయనకు ఎంతో ఆసక్తి ఉన్నప్పటికీ రాజకీయాలతో ఏనాడూ ఆడుకోలేదు. రాధాకృష్ణన్‌తో నాకు నాలుగు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. మాకు నల్లజుట్టు ఉన్నప్పటి నుంచి పరస్పరం మంచి పరిచయం ఉంది. ప్రజాసేవ అంటే ఆయనకు అమితమైన అనురక్తి. వివిధ స్థాయిలో ప్రజలకు సేవలందించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో రాధాకృష్ణన్‌ను గెలిపించాలని అన్ని రాజకీయ పార్టీలకూ విజ్ఞప్తి చేస్తున్నా. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకుందాం. అందుకు సహకరించాలని ప్రతిపక్షాలను కోరుతున్నా” అని అన్నారు.

# ఒక్కరోజే 30 సెంటీమీటర్ల వాన

స్వర్ణసాగరం ముంబై

ముంబై వరుసగా రెండో రోజూ తడిసిముద్దయింది. మంగళవారం రికార్డు స్థాయిలో 30 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వర్షాలకు సంబంధించిన వివిధ ఘటనల్లో మొత్తం పది మంది ప్రాణాలు కోల్పోయారు. మిత్తి నదికి వరద పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కుండపోత వానల కారణంగా రోడ్డు, రైలు, విమాన సర్వీసులపైనా ప్రభావం తీవ్రంగా పడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వీధులు నదులను తలపించాయి. వాహనదారులు, ప్రయాణికులు నడుముల్లోతు వరదలోనే ముందుకు సాగాల్సి వచ్చింది. రైలు మార్గాలపై కొన్ని ప్రాంతాల్లో 8 సెంటీమీటర్ల మేర వరద చేరడంతో సెంట్రల్ రైల్వే నడిపే అత్యంత కీలకమైన సబర్బన్ సర్వీసులను రద్దు చేసింది. దీంతో, ప్రయాణికులు ఎక్కడివారక్కడే ఉండిపోయారు. రైళ్లు పట్టాలపైనే నిలిచిపోవడంతో జనం బయటకు దూకి వరద నీళ్లలోనే గమ్యస్థానాలకు కాలినడకన బయలుదేరారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ



కార్యాలయాలు పనిచేయలేదు. బాంబే హైకోర్టు సైతం మధ్యాహ్నం 12.30 గంటల వరకే పనిచేసింది. సెంట్రల్ రైల్వే దూరప్రాంత రైలు సర్వీసులను రీషెడ్యూల్ లేదా రద్దు చేసింది. ఛత్రపతి శివాజీ టెర్మినస్%-%థానే మధ్యలో దాదాపు 8 గంటల తర్వాత రాత్రి 7.30 గంటల సమయంలో రైళ్ల రాకపోకలు ప్రారంభమయ్యాయి. సీఎస్ఎంటీ%-%మన్‌ఖుర్ద్ హార్బర్ లైన్‌లో రైళ్లు మాత్రం నిలిచిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయానికి 253 విమానాల టేకాఫ్, మరో 163 విమానాల ల్యాండింగ్ ఆలస్యమైంది. దృగ్గోచరత సరిగాలేక 8 విమానాలను దారి మళ్లించినట్లు ముంబై ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు.

**నిలిచిన మోనో రైళ్లు**

సుమారు 700 మందితో మంగళవారం సాయంత్రం బయలుదేరిన మోనో రైళ్లు రెండు అర్ధంతరంగా నిలిచిపోవడంతో ప్రయాణికులు హాహాకారాలు చేశారు. మైసూర్ కాలనీ%-%భక్తి పార్క్ స్టేషన్ల మధ్యన ఉండగా 6.15 గంటల వేళ విద్యుత్ సరఫరా లోపంతో అర్ధంతరంగా నిలిచిపోయింది. ఏసీ పనిచేయకపోవడంతో అందులో ఉన్న 582 మంది గంటపాటు ఉక్కిరిబిక్కిరియ్యారు. స్పృహతప్పిన కనీసం 15 మందిని ఆస్పత్రిలో చేర్పించారు. ఫైర్, మున్సిపల్ సిబ్బంది ప్రయాణికులందరినీ సురక్షితంగా ఖాళీ చేయించి, బస్సులో గమ్యస్థానాలకు పంపించారని సీఎం ఫడ్నవీస్ చెప్పారు. వడాలా స్టేషన్‌కు సమీపంలో 200 మంది ప్రయాణికులతో నిలిచిపోయిన మరో మోనోరైలును అధికారులు విజయవంతంగా వెనక్కి తీసుకెళ్లారు. కాగా, వచ్చే 48 గంటలు అత్యంత కీలకమైన సమయమని సీఎం అన్నారు. ముంబై, థానె, రాయ్‌గఢ్, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాల్లో హై అలెర్ట్ ప్రకటించామని చెప్పారు.

## పత్తి దిగుమతిపై సుంకం రద్దు



స్వర్ణసాగరం న్యూఢిల్లీ

అమెరికా సుంకాల దెబ్బకు కకావికలమైన భారతీయ వస్త్ర పరిశ్రమను కాపాడేందుకు కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. పొడుగు పింజ పత్తిపై 2022లో విధించిన 11% దిగుమతి సుంకాన్ని సెప్టెంబరు 30వరకు నిలిపేసింది. భారత వస్త్ర పరిశ్రమల సమాఖ్య చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం వెలువడింది. మూడేళ్ల క్రితం తన ఆదాయాన్ని పెంచుకొనేందుకు, దేశీయంగా పొడుగు పింజ పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్రం ఈ సుంకాన్ని విధించింది. ఇప్పుడు అమెరికాతో సుంకాల వివాదాన్ని పరిష్కరించుకొనే ప్రయత్నాలు కొలిక్కిరాని నేపథ్యంలో దేశీయ వస్త్ర వ్యాపారాన్ని కాపాడుకొనే ప్రయత్నంలో భాగంగా దాన్ని తాత్కాలికంగా నిలిపేసింది. దీనివల్ల ఆస్ట్రేలియా, అమెరికా పత్తి రైతులకు ఊరట లభించనుంది. ఇది భారతీయ వస్త్ర వ్యాపారులకు కూడా శుభవార్తే. వారికి తక్కువ ధరకు నాణ్యమైన అమెరికా పొడుగు పింజ పత్తి లభించనుంది. తక్కువ ధరకు నాణ్యమైన వస్త్రాలు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది.

## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా



న్యూ డిల్లీ : ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (ఔఈఉఊ-5) 2019?21 నివేదిక ప్రకారం.. 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవి ధంగా 15-19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.

**అనీమియా అంటే ఏంటీ..?**

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు.

అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ ః12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి. ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి.సహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.అలాగే, రక్తంలో హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

# శ్రీకాంత్‌కు పెరోల్‌పై విచారణ చేయిస్తాం

-మొదటిపేజీ తరువాయి

పెరోల్ విషయంలో తప్పు జరగలేదని మేం చెప్పడం లేదు. కానీ తెలిసిన వెంటనే చర్యలు తీసుకున్నాం. అదే వైకాపా ప్రభుత్వంలో అతనికి మొదట 30 రోజులు పెరోల్ ఇచ్చి మళ్లీ దాన్ని 15 రోజులు పొడిగించారు. జగన్ గత ప్రభుత్వంలో గూండాలు, రౌడీలను పెంచి పోషించారు. అలాంటి పరిస్థితి అప్పుడున్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకుంటున్నారు. కానీ ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వం. బ్లాక్‌మెయిల్ చేయడం, బెదిరించడం అనేవి కుదరవు. శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరు కాకూడదనే విషయాన్ని జైళ్లశాఖపై సమీక్ష సందర్భంగా సూపరింటెండెంట్ మా దృష్టికి తెచ్చారు. ఆ రోజే నేను ఆదేశాలు జారీ చేశా. ఆ తర్వాతే పత్రికల్లో వచ్చింది' అని హోంమంత్రి వివరించారు.

**నా పేషీ నుంచి ఫోన్ అంటూ..**

'పెరోల్ వ్యవహారంలో అరుణ భాగస్వామ్యంపైనా విచారణ జరుగుతోంది. ఆమె వెనకున్నది ఎవరనేదానిపై కూపీ లాగుతున్నాం. గతంలో ఆమెపై రెండు కేసులు నమోదైనట్లు గుర్తించాం. నాలుగు రోజుల క్రితం హోంమంత్రి పేషీ నుంచి ఫోన్ చేస్తున్నట్లు చెప్పి ఆమె ఓ సీఐని కూడా బెదిరించినట్లు మా దృష్టికి వచ్చింది. అరుణ వైకాపా ప్రభుత్వం హయాంలో దిశ ఫౌండేషన్‌కు సెక్రటరీనంటూ ప్రకటించుకుంది. అప్పటి నుంచే మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది' అని వెల్లడించారు.

**తప్పుడు ప్రచారాల అడ్డుకట్టకు ప్రత్యేక చట్టం**

సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ తప్పుడు పోస్టులు పెడుతూ ప్రజల్లో అభద్రతాభావాన్ని కలిగించేందుకు ప్రయత్నించే వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ఇలాంటి పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని ఏర్పాటు చేసి వారిచ్చిన నివేదిక ఆధారంగా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కొత్తగా చట్టాన్ని తీసుకువస్తామని ప్రకటించారు. 'కొంతమంది అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయంగా ఆలోచిస్తూ అసత్యాలను ప్రచారం చేసేందుకు సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. మహిళలపై అనుచిత వ్యాఖ్యల చేసే వారినీ ఉపేక్షించం. దీనికి ప్రత్యేక చట్టం తీసుకొస్తాం' అని పేర్కొన్నారు. సచివాలయంలో ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 'జగన్ తన సొంత మీడియాలో రోజూ ఫేక్ న్యూస్ రాయిస్తూనే ఉన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. దీన్ని ఎదుర్కోడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని స్పష్టం చేశారు.

**ఫేక్ ప్రచారం చేస్తే కేసులు పెట్టకూడదా?**

'అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎక్కడ మునిగిపోయింది? సీడ్ యాక్సిస్ రోడ్డు, సచివాలయం, అసెంబ్లీ ఏమైనా మునిగాయా? సుభాష్ చంద్రబోస్ అనే అధికారి 'ఒకే ఒక వర్షం.. అమరావతి జలమయం' అని ఎలా పోస్టు పెడతారు? విజయవాడలో వరద విలయతాండవం చేస్తోందని ఇంకొకరు, బుడమేరు పొంగుతోందని మరొకరు పోస్టులు పెడతారు. ఎక్కడో జరిగిన రిగ్గింగ్ ఫొటోలు తీసుకొచ్చి పులివెందులలో జరిగిందని ఓ మాజీ మంత్రి పోస్ట్ చేస్తారు. 69 గేట్లు పనిచేస్తుంటే ప్రకాశం బ్యారేజ్ గేట్లు పనిచేయడం లేదని రాస్తారు. ఇలాంటి వాటితో ప్రజల్లో ఆందోళన రేకెత్తదా? ఫేక్ ప్రచారం చేస్తే కేసులు పెట్టకూడదా? తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది' అని స్పష్టం చేశారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ రణం

**34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన**

విశాఖపట్టణం, ఆగస్టు 19, (న్యూస్ పల్స్)

విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే



ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. ఇప్పుడు ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది.వాస్తవానికి ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కూటమి నేతలు హామీ ఇచ్చారు. కేంద్రంలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై పవన్ కళ్యాణ్ సైతం గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉన్నారు. ఆయన సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తే ఊరుకోమని హెచ్చరించారు కూడా. ప్లాంటు భవితవ్యం పై చాలా రకాలుగా హామీలు ఇచ్చారు. మరింత కష్టపడి ప్లాంట్ ఉత్పత్తిని కూడా పెంచాలని సూచించారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు ఉద్యోగులతో పాటు కార్మికులు. ఇలా చేస్తున్న క్రమంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడం మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే కూటమి నేతలపై సైతం ఒత్తిడి పెరగడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## మనసున్న వారి కోసమే పీ4

-మొదటిపేజీ తరువాయి

ఆర్థికాభివృద్ధి కోసమే. ఎన్నికల్లో హామీ ఇచ్చామని కాదు.. ఓట్లేయడం కోసమూ కాదు. బంగారు కుటుంబాల్లో ఆశలు, ఆకాంక్షలెన్నో ఉన్నాయి. అయితే ఎలా నెరవేర్చుకోవాలో తెలియట్లేదు. ఏం చేస్తే మీ జీవితాలు బాగుంటాయో ప్రతి కుటుంబమూ ఆలోచించాలి. శక్తి ఉండే ప్రతి ఒక్కరూ అవసరాలున్న కుటుంబాలకు అండగా నిలవాలి. తెదేపా జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రిగా తీరిక లేకున్నా నేనూ 250 కుటుంబాలను దత్తత తీసుకున్నా. ఈరోజు మార్గదర్శులుగా ఉన్నవారంతా మొన్నటివరకు బంగారు కుటుంబాలే. అంతా అక్కడి నుంచి ఎదిగినవాళ్లమే. అందుకే బంగారు కుటుంబాలంటే తక్కువేం కాదు. చరిత్రలో ఎన్నడూలేనంత సంక్షేమం అందిస్తున్నాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పైలట్ ప్రాజెక్టు అమలుచేస్తున్నాం. ప్రపంచంలో ఉండే వైద్య విజ్ఞానమంతా ఆంధ్రప్రదేశ్‌కు తెచ్చేలా సంజీవని పథకం ప్రారంభిస్తాం. రాష్ట్రంలో మళ్లీ వైకుంఠపాళి ఆడకపోతే.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉంటుంది' అని చెప్పారు. చంద్రబాబు ప్రసంగంలోని మరికొన్ని అంశాలు..

**ఆలయాలు, మసీదులు, చర్చిలే లేకుంటే..**

దేవాలయాలు, మసీదులు, చర్చిలే లేకుంటే సమాజంలో పిచ్చి పడుతుంది. అక్కడకు వెళ్లి మీ బాధ అంతా భగవంతుడిపై పెడుతున్నారు. దీనివల్ల ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నాం. ఒత్తిడి నుంచి బయటపడతాం. మార్గదర్శులు బంగారు కుటుంబాలకు ఆర్థికసాయం చేయడం, పైకి తేవడమే కాకుండా.. అవసరమైనప్పుడు మానసిక ఇబ్బందులనూ తొలగించాలి. అప్పుడే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి.

# లంకల్లో కలవరం!

మచిలీపట్నం

కృష్ణానదికి ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టులు, ఉపనదుల నుంచి భారీగా వరద నీరు రావడంతో మంగళవారం సాయంత్రం ఆరు గంటల సమయానికి ప్రకాశం బ్యారేజీ నుంచి 4.66 లక్షల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. దీంతో నదీతీర ప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజలు భయం భయంగా గడుపుతున్నారు. వరద ఉధృతి పెరిగిన నేపథ్యంలో కలెక్టర్ బాలాజీ నాగాయలంక మండలంలో అధికారులతో కలసి పర్యటించారు. వరద పరిస్థితులు, అధికారులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎదురుమొండి–గొల్లమంద దీవులకు వెళ్లే రహదారి వరద ఉధృతి కారణంగా 700 మీటర్ల మేర కొట్టుకుపోవడంతో అధికారులు ఈ రహదారి బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు బు?ధవారం నాటికి ఆరు లక్షల నుంచి ఏడు లక్షల క్యూసెక్కుల వరకు వరద నీటిని వదిలే అవకాశం ఉందన్నారు. వరద పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. వరద మరింతగా పెరిగితే లంక గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పడవలను సిద్ధం చేశామన్నారు. పునరావాస శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. జేసీ గీతాంజలిశర్మ తోట్లవల్లూరు మండలంలో పర్యటించి వరద పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తోట్లవల్లూరు, పెనమలూరు మండలాల్లోని లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆమె ఆదేశించారు. లంక గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

**పులిగడ్డ ఆక్విడెక్టును తాకిన వరద**

ప్రకాశం బ్యారేజీ నుంచి 4.66 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండటంతో మంగళవారం మధ్యాహ్నం నుంచి వరద ప్రవాహం మరింతగా పెరిగింది. పులిగడ్డ ఆక్విడెక్టును తాకుతూ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. అవనిగడ్డ మండలం యండ్లలంకకు వెళ్లే రోడ్డు గతంలో వచ్చిన వరద నీటి ప్రవాహం కారణంగా కొట్టుకుపోయింది. మళ్లీ భారీ స్థాయిలో వరద వస్తుండటంతో ఈ రోడ్డు మరింతగాకోతకు గురవుతోంది. నాగాయలంక మండలంలోని ఎదురుమొండి, నాచుగుంట, ఈలచెట్లదిబ్బ తదితర గ్రామాల వద్ద కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తోంది.

**22వ తేదీ వరకు వర్షాలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కోస్తాతీరం వెంబడి ఈ నెల 22వ తేదీ వరకు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో మచిలీపట్నంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఒకమోస్తరు, తేలికపాటి వర్షం

# ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

న్యూఢిల్లీ:

'ఏ రాజకీయ పార్టీతో నాకు సంబంధం లేదు. ఏ పార్టీలో నాకు సభ్యత్వం లేదు. రాజకీయాలతో సంబంధం లేని వారిని ఎన్నుకోవాలని వాళ్లు భావించినట్లుంది. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల ఎంపీలను వ్యక్తిగతంగా కలిసి, నా అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని, ఓటు వేయాలని కోరతా. దేశ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తా' ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అనూహ్య నిర్ణయం తీసుకుంది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బూచిరెడ్డి సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ఇండియా కూటమి నేతలతో కలిసి ఈ మేరకు ప్రకటన చేశారు. దేశంలో రెండో అత్యున్నత పదవికి జరగనున్న ఈ ఎన్నికలను 'సైద్ధాంతిక యుద్ధం'గా ఖర్గే అభివర్ణించారు. అందుకే విపక్షాలన్నీ ఐక్యంగా పోటీ పడుతున్నాయన్నారు. కాగా అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పక్ష అభ్యర్థి, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌తో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పోటీ పడనున్నారు. సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డి, రాధాకృష్ణన్‌లు బుధవారం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ (పార్లమెంటు పాత భవనం)లో ఇండియా కూటమి సమావేశం జరగనుంది.

**ఏకగ్రీవ నిర్ణయం**

మంగళవారం మధ్యాహ్నం ఖర్గే నివాసంలో, ఆయన అధ్యక్షతన జరిగిన ఇండియా కూటమి భేటీకి విపక్ష పార్టీల నేతలు శరద్‌పవార్, సంజయ్ రౌత్, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, డెరెక్ ఓబ్రియెన్, కనిమొళి, తిరుచ్చి శివ, జాన్ బ్రిట్టాస్, ధర్మేంద్ర యాదవ్, ప్రమోద్ తివారీ, రజని పాటిల్, అర్వింద్ సావంత్, ఎంఏ బేబీ తదితరులు హాజరయ్యారు. అంతా కలిసి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును విపక్ష కూటమి అభ్యర్థిగా ఖరారు చేస్తూ ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇండియా కూటమి నుంచి వైదొలగిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కూడా ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటించింది. ఈ సమావేశానంతరం ఖర్గే విపక్షాల సంయుక్త ప్రకటనను మీడియాకు చదివి విన్పించారు.

**పేదల పక్షపాతి**

'సుదర్శన్ రెడ్డి దీర్ఘకాలం పాటు న్యాయ సేవలందించారు. దేశంలోని ప్రఖ్యాత, ప్రగతిశీల న్యాయవేత్తలలో ఒకరు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విశిష్టమైన సేవలు అందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం పోరాడారు. ఆయన తీర్పుల్లో పేదల పక్షపాతం స్పష్టంగా కనిపిస్తుంది. రాజ్యాంగ పరిరక్షణ, ప్రాథమిక హక్కుల కాపాడేందుకు కృషి చేశారు. విపక్ష పార్టీలన్నీ ఒకే పేరుకు అంగీకారం తెలపడం సంతోషంగా ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వంపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ముప్పు ఎదురవుతుందో అప్పుడు విపక్షాలన్నీ ఏకమై ఇందుకు వ్యతిరేకంగా పోరాడతాయి..'అని ఖర్గే పేర్కొన్నారు.

**దక్షిణాది వర్సెస్ దక్షిణాది!**

జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో అనివార్యమైన ఉప రాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే చివరివరకు ప్రయత్నించింది. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలను రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరింది. ఏ కూటమిలోనూ లేని వైఎస్సార్‌సీపీ, బీజేడీ వంటి పార్టీల అధినేతలతో ఈ మేరకు బీజేపీ నేతలు చర్చలు జరిపారు. మంగళవారం సైతం రాధాకృష్ణన్ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ పిలుపునిచ్చింది. అయితే ఆ విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి దక్షిణాది రాష్ట్రానికే చెందిన రాజకీయేతర వ్యక్తిని బరిలో దింపాలని నిర్ణయించింది. ఊహించని విధంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. తద్వారా ఉప రాష్ట్రపతి ఎన్నికను దక్షిణాది వర్సెస్ దక్షిణాది అన్నట్టుగా మార్చివేసింది. ఎన్డీయే తమ అభ్యర్థిగా..తమిళనాడుకు చెందిన, ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన నేపథ్యంలో.. డీఎంకే ఆయన వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**ఎలక్టొరల్ కాలేజీలో ఎన్డీఏకే బలం**

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి లోక్‌సభ, రాజ్యసభలో కలిపి మొత్తం 782 మంది ఓటర్లు ఉన్నారు. ఎవరైనా గెలవాలంటే 394 ఓట్లు అవసరం. కాగా ఎన్డీఏకు లోక్‌సభలో 293 మంది, రాజ్యసభలో 129 మంది సభ్యుల (మొత్తం 422) మద్దతు ఉంది. ఇండియా కూటమికి లోక్‌సభలో 234 మంది, రాజ్యసభలో 96 మంది (మొత్తం 330) మద్దతు ఉంది. ఇక ఏ కూటమికీ చెందనివారు 30 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం ఎన్డీఏ ఆధిక్యం సుస్పష్టంగా ఉన్నప్పటికీ, ఎన్నిక ఏకగ్రీవం కాకుండా ప్రతిపక్షాలు తమ అభ్యర్థిని బరిలోకి దింపాయి. వ్యవసాయ కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి.. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి 1946 జూలై 8న రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవెన్యూ మండలం ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం గ్రామంలో బూచిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, అనసూయమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. సుదర్శన్‌రెడ్డికి భార్య పద్మారెడ్డి, ఇద్దరు కుమారులు శశిధర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, కుమార్తె సుమిత (ప్రస్తుతం అమెరికాలో) ఉన్నారు. ఆయన ఆకుల మైలారం గ్రామంతో పాటు యాచారం మండలం కుర్మిద్దలోని తన బంధువుల ఇంట్లో ఉంటూ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆ తర్వాత పదో తరగతి వరకు హైదరాబాద్ శాలిబండలోని రిఫైన్ ఎయిడెడ్ స్కూల్‌లో చదివారు. నగరంలోని వివేకవర్ధిని కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా వర్సిటీలో ఎల్ఎల్‌బీ చదివారు. 1971లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా పనిచేశారు. సిటీ సివిల్ కోర్టు (హైదరాబాద్), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు కేసుల్లో సమర్థవంతమైన వాదనలు వినిపించారు. 1988 ఆగస్టు 8న హైకోర్టులో రెవెన్యూ శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది (1988%–%1990)గా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గా స్వల్పకాలం విధులు నిర్వర్తించారు. ఏవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలకు కార్యదర్శిగా, కరస్పాండెంట్‌గా పనిచేశారు. 1993%–%94 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబర్ 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. 2007 జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి.. 2011 జూలై 8న పదవీ విరమణ పొందారు. 2013లో లోక్‌పాల్, లోకాయుక్త చట్టం ఆమోదం పొందిన తర్వాత అదే ఏడాది గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. అయితే వ్యక్తిగత కారణాలతో అదే ఏడాది ఆ పదవి నుంచి వైదొలిగారు.

**అందరి మద్దతూ కోరతా**

ఢిల్లీలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

ఘన స్వాగతం పలికిన విపక్ష పార్టీల ఎంపీలు

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురాంరెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్‌లతో పాటు రాజీవ్ శుక్లా సహా ఇతర విపక్ష పార్టీల ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి తనను ఎంపిక చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల ఎంపీలను వ్యక్తిగతంగా కలిసి, తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా, ఓటు వేయాల్సిందిగా కోరతానని చెప్పారు. దేశ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురామిరెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్‌లతో పాటు రాజీవ్ శుక్లా సహా ఇతర విపక్ష పార్టీల ఎంపీలు ఘనస్వాగతం పలికారు.


**ఆకుల మైలారంలో ఆనందోత్సాహాలు**

కందుకూరు: జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన స్వగ్రామమైన ఆకుల మైలారంలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక యువత బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తమ గ్రామంలో పుట్టి పెరిగిన వ్యక్తి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికవడంతో ఆనందంగా ఉందని వారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆయన.. గ్రామ పరిధిలోని మాలగూడ సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఓ ఇల్లు నిర్మించుకున్నారు. అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి వరి పంట, పండ్ల తోటలు పరిశీలించి వెళ్తుంటారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

# స్వతంత్రశక్తిని కోల్పోతున్న ఇసి

భారత ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం (ఈసీఐ) వెన్నెముక వంటిది. ఇది స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికల నిర్వహణకు పూనుకునే ఒక స్వతంత్ర రాజ్యాంగ సంస్థగా పేరు పొందింది. అయితే గత కొన్నేండ్లుగా ఈ కీలకమైన సంస్థ విశ్వసనీయత, స్వయంప్రతిపత్తిపై తీవ్రమైన ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రతిపక్ష నాయకులు, పౌరసమాజ సంస్థలు, చివరికి న్యాయ వ్యవస్థ కూడా ఈసీఐ తీసుకుంటున్న కొన్ని విధాన నిర్ణయాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒకప్పుడు టీఎన్ శేషన్ వంటి ఎన్నికల కమిషనర్ల హయాంలో ఈసీఐ నిష్పాక్షికతకు, కఠినత్వానికి మారుపేరుగా నిలిచింది. రాజకీయ పార్టీలు బూత్ క్యాప్చరింగ్‌కు భయపడి, ఈసీఐ అంటే వణికిపోయేవి. ప్రస్తుతం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. రాహుల్‌గాంధీ ఆరోపణలు కేవలం రాజకీయ ప్రకటనలు కాకుండా, కొన్ని నిర్దిష్ట ఉదాహరణలు, గణాంకాల ఆధారంగా రూపొందించబడ్డాయి. వీటిని పరిశీలించడం ద్వారా, ఈసీఐ ఇటీవలి వివాదాస్పద విధానాలను ఉదాహరణకు, సీసీటీవీ ఫుటేజీలను ధ్వంసం చేయడం, బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, వాటి చట్టపరమైన, రాజ్యాంగపరమైన చిక్కులను లోతుగా అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోనూ గత సర్కార్‌కు అనుకూలంగా రాష్ట్ర ఎన్నికల సంఘం వ్యవహరించిందని అప్పట్లో అనేక విమర్శలు వెల్లువత్తాయి. ఇవన్నీ పోల్చిచూస్తే, ఎన్నికల సంస్థల స్వతంత్రతపై అనేక ప్రశ్నలు సమాజంలో లేవనెత్తుతున్నాయి. సీఐ, అధికార పార్టీ మధ్య 'ఓటు దొంగతనం' జరిగిందని, అది ఒక 'నేరపూరితమైన కుట్ర' అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన ముఖ్యంగా మహారాష్ట్ర, కర్నాటక ఎన్నికల ఫలితాలను ఉదాహరణగా చూపించారు. మహారాష్ట్రలో లోక్‌సభ, విధానసభ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల వ్యవధిలోనే ఓటరు జాబితాలో ఒక కోటి కొత్త ఓటర్లు చేర్చబడడంపై రాహుల్ గాంధీ సందేహాలు వ్యక్తం చేశారు. ఈ సంఖ్య గత ఐదేండ్లలో నమోదైన ఓటర్ల పెరుగుదల కంటే ఎక్కువగా ఉండడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది.



లోక్‌సభ ఎన్నికల్లో మహావికాస్ అఘాడి కూటమి మెజారిటీ స్థానాలు గెలుచుకుంటే, కేవలం కొన్ని నెలల తర్వాత జరిగిన విధానసభ ఎన్నికల్లో కూటమి తుడిచిపెట్టుకుపోవడం ఈ ఆరోపణలకు విశ్వసనీయతను పెంచుతుంది. కర్నాటకలో 'ఓటు దొంగతనం'పై తన వాదనను నిరూపించడానికి రాహుల్ గాంధీ కర్నాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌ను ఒక కేస్‌స్టడీగా చూపించారు. ఆరు నెలల పరిశోధన తర్వాత, ఈ నియోజకవర్గంలో 1,00,250 'నకిలీ ఓట్లు' ఉన్నాయని ఆయన గణాంకాలతో సహా నివేదించారు. ఈ ఆరోపణలు కేవలం 32,707 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి పీసీ మోహన్ లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందడమనే వాస్తవం ఈ ఆరోపణల తీవ్రతను పెంచుతుంది. ఆరోపించబడిన నకిలీ ఓట్ల సంఖ్య, గెలుపు మార్జిన్ కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉండడం ఈ ఆరోపణల ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతోంది. అలాగే బీహార్‌లో దాదాపు 80 మిలియన్ల మంది ఓటర్ల పత్రాలను తిరిగి పరిశీలించేందుకు ఈసీఐ చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) ప్రక్రియపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీని ప్రధాన ఉద్దేశం అనర్హులైన ఓటర్లను, ముఖ్యంగా "విదేశీ అక్రమ వలసదారులను" తొలగించడమేనని ఈసీఐ పేర్కొంది. కానీ, వివాదాస్పదమైన నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్ సీ)ను పరోక్షంగా అమలు చేయడమేనని చాలా మంది భావిస్తున్నారు. బీహార్‌లో నిరక్షరాస్యత రేటు తక్కువగా ఉండడం (62శాతం), చాలామందికి జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల, ఈ ప్రక్రియలో పేద, అట్టడుగు వర్గాల ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉంది. రాహుల్‌గాంధీ ఆరోపణల ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోవడానికి, గతంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిందని వచ్చిన ఆరోపణలను పోల్చి చూడడం ఉపయోగపడుతుంది. ఈ ఉదాహరణ ఓటరు జాబితాలో అక్రమాలు, సంస్థాగత పక్షపాతం వంటి సమస్యలు కేంద్ర ఎన్నికల సంఘానికి మాత్రమే పరిమితం కాలేదని చూపుతుంది. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, రాష్ట్ర ఓటరు జాబితా నుంచి దాదాపు 30 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని ఒక ఆర్టీఐ వెల్లడించింది. నేషనల్ ఎలక్టోరల్ రోల్ ప్యూరిఫికేషన్ అండ్ అథెంటికేషన్ ప్రోగ్రాం (ఎన్ఈఆర్ పీఏపీ) కింద ఆధార్‌ను ఓటర్ ఐడీలతో అనుసంధానించే ప్రక్రియలో భాగంగా ఈ తొలగింపులు జరిగాయి. ఈ తొలగింపులకు ముందు 'డోర్–టు–డోర్ వెరిఫికేషన్' సరిగ్గా జరగలేదని, తగిన తనిఖీ లేకుండానే తొలగింపులు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. అప్పటి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) బన్వర్ లాల్, ఈసీఐకి రాసిన లేఖలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో ఈ ప్రక్రియ సరిగ్గా జరగలేదని స్వయంగా పేర్కొన్నారు. ఈ తొలగింపులు అధికార పార్టీ బీఆర్ఎస్‌కు అనుకూలంగా జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. అప్పటి ముఖ్యమంత్రి, గేటర్ హైదరాబాద్ నుంచి పదిహేను లక్షల "బోగస్ ఓటర్లను" తొలగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి సూచించారని ఆరోపణలు వచ్చాయి. ఇది అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని భావించిన ఓటర్లను తొలగించడానికి చేసిన కుట్రగా భావించారు. ఈ వివాదం ఈసీఐ ఇప్పుడు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు ఒక పూర్వ ఉదాహరణగా నిలుస్తుంది. ఈసీఐ పారదర్శకత లేకపోవడం, ముఖ్యంగా సీసీటీవీ ఫుటేజీలను ధ్వంసం చేయడం, డిజిటల్ ఓటరు జాబితాను నిరాకరించడం వంటి చర్యలు 'ఓటు దొంగతనం' అనే ఆరోపణలను మరింత బలోపేతం చేస్తున్నాయి. ఒకవైపు ఈసీఐ తన చర్యలను చట్టపరమైన, సాంకేతిక వాదనలతో సమర్థిస్తుంటే, మరోవైపు ఈ విధానాలు ఎన్నికల ప్రక్రియను కోర్టులో సవాలు చేయడాన్ని కష్టతరం చేస్తున్నాయి. ఈ చర్యలు కేవలం ప్రమాణాలను మార్చడమే కాకుండా, న్యాయ వ్యవస్థ పర్యవేక్షణను కూడా అడ్డుకుంటున్నాయి. దీనివల్ల ప్రజలు తమ ఎన్నికైన ప్రభు త్వాలపై, చివరికి ప్రజాస్వామ్య వ్యవస్థపైనే నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. ఎన్నికలు అక్రమంగా జరుగుతున్నాయని ప్రజలు భావించడం మొదలుపెడితే, అది ప్రజాస్వామ్య మూలాలనే బలహీనపరుస్తుంది. ఈసీఐ వంటి సంస్థల విశ్వసనీయత కోల్పోవడం, ఎన్నికల ఫలితా లను కోర్టులో సవాలు చేయడానికి సరైన సాక్ష్యాలు లేకుండా పోవడంతో, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు సుదీర్ఘకాలం పాటు హానికరం. భారత ప్రజాస్వామ్య భవిష్యత్తును పరిరక్షించడానికి, ఈసీఐ స్వయంప్రతిపత్తిని పునరుద్ధరించడం అత్యవసరం. దీనికి కొన్ని తక్షణ సంస్కరణలు అవసరం. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో అధికార పార్టీ ప్రభావం లేకుండా చూసి, సుప్రీంకోర్టు సూచించినట్లుగా నిష్పాక్షికమైన కమిటీని ఏర్పాటు చేయాలి. ఓటరు జాబితాలను యంత్ర పఠన ఫార్మాట్‌లో ప్రతిపక్ష పార్టీలకు, పౌర సంస్థలకు అందించడంతోపాటు ఎన్నికల ఫుటేజీలను శాస్త్రీయ, సురక్షితమైన పద్ధతిలో ఎక్కువ కాలం భద్రపరచాలి. ఈసీఐ తన విధానాలపై పౌరసంస్థలు, ప్రజలు వ్యక్తం చేసే ఆందో ళనలకు కేవలం చట్టపరమైన, సాంకేతిక ప్రతిస్పందనలతో సరిపెట్టకుండా, లోతైన విచారణలు, సంప్రదింపులను చేపట్టాలి.

# పింఛన్ పరేషాన్

## వికలాంగుల్లో పెన్షన్ టెన్షన్
## శాశ్వత వికలాంగుల్లో...
## పర్సెంటేజీ ఎలా మారుతుందని వాదన

" ఏరు దాటే దాకా ఓడ మల్లన్న" అన్న సామెతను గుర్తు చేస్తోంది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన. తాము అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతాం.. ఒకటో తేదీ కల్లా ఇంటి వద్దకే నగదు తెచ్చిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నెలలు గడిచేకొద్దీ మాట మారుస్తోంది. సర్వేల పేరిట కొర్రీలు పెడుతూ పెన్షన్ దారులను టెన్షన్ పెడుతోంది. గత 20 ఏళ్లుగా వికలత్వ పెన్షన్లు తీసుకుంటున్న వికలాంగులను సైతం పర్సంటేజీ తగ్గిందంటూ పెన్షన్ ఎగ్గొట్టే పన్నాగాలు పన్నుతోంది. ఈ క్రమంలోనే తిరుపతి జిల్లా వ్యాప్తంగా 30 వేల మంది వికలత్వ పెన్షన్ దారులకు సెప్టెంబర్ నెల మీ పెన్షన్ ఎందుకు నిలిపివేయకూడదంటూ నోటీసులు పంపింది. అ నోటీసులో గతం కన్నా మీ వికలత్వ పర్సెంటేజీ తగ్గిందని పేర్కొంటూ ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ పొందే వికలాంగులకు భరోసా లేకుండా చేస్తుండడం గమనార్హం.

స్వర్ణసాగరం –శ్రీకాళహస్తి

**అలా రమ్మని..ఇలా నోటీసులిచ్చారు!**

తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పొందుతున్న ప్రతి ఒక్కరిని గత నెలలో సంబంధిత సదరం క్యాంపులకు వెరిఫికేషన్ నిమిత్తం రమ్మన్నారు. ముఖ్యంగా వికలత్వ ధ్రువీకరణే లక్ష్యంగా ఈ క్యాంపులు జరిగాయి. వికలత్వ పెన్షన్లు తీసుకుంటున్న అత్యధికుల్లో అనర్హులున్నారనేది ప్రభుత్వ వాదన. ఈ క్రమంలోనే గత నెలలో వెరిఫికేషన్ అని పిలిచి ఆగస్టు నెలలో మీ పెన్షన్ నిలిపివేస్తున్నట్లు నోటీసులు పంపించారని వికలాంగులు వాపోతున్నారు. ఈ ప్రక్రియ కారణంగా గత 20 ఏళ్లుగా వికలత్వ పెన్షన్లు తీసుకుంటున్న నిజమైన అర్హులు కూడా సెప్టెంబర్ నెలలో పెన్షన్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇన్నేళ్లుగా శాశ్వత వికలత్వం కింద పెన్షన్ పొందుతున్న తాము ఇటీవల జరిపిన వెరిఫికేషన్ లో వికలత్వాన్ని ఎలా కోల్పోతామని ప్రశ్నిస్తున్నారు. అనర్హుల పేరిట అర్హులకు సైతం పెన్షన్ ఎగ్గొట్టడానికే ఇదంతా అంటూ విమర్శిస్తున్నారు.



**శాశ్వత వికలత్వం ఉన్నా విస్మరించారు: బాధితుడు, తొట్టంబేడు మండలం**

పక్షవాతం వచ్చి కాలూ, చేయి పని చేయడం లేదు. సదరం శిబిరంలో శాశ్వత వికలత్వం ఉందని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారు. 2022 నుంచి వికలత్వ పెన్షన్ తీసుకుంటున్నా. ఉన్నట్టుండి సెప్టెంబర్ నెలకు పెన్షన్ రాదని చెప్తున్నారు. ఏరియా ఆసుపత్రికి వెరిఫికేషన్ కి రమ్మన్నారు. అక్కడి నుంచి తిరుపతికి పొమ్మంటున్నారు. నడవలేని స్థితిలో వికలాంగులకు ఈ దుర్భరపరిస్థితులేంటి.

**వికలాంగుల పైన కన్నెర్ర చేసిన కూటమి ప్రభుత్వం**

రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ లు ఎక్కువగా ఉన్నాయని వారికి ఎక్కువ డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని వికలాంగులు టార్గెట్ చేసింది అప్పట్లో డాక్టర్లు వెరిఫికేషన్ చేసి అంగవైకల్యం సర్టిఫికెట్ ఇచ్చారు . అయితే అదే డాక్టర్లు గత నెలలో రీ వెరిఫికేషన్ పేరిట వికలాంగత్వం తగ్గిందంటూ పర్సంటేజ్ ను తగ్గించడం గమనార్హం.. అప్పట్లో వికలాంగత్వం ఎక్కువగా ఉండటం ఏంటి ఇప్పుడు తగ్గిపోవడం ఏంటి అని.. పింఛనుదారులు లబోదిబోమంటున్నారు. పింఛను ఎందుకు పెంచారు. ఈ పింఛన్ పెంచింది ఉన్న పింఛన్లు ఊడగొట్టడానికా అని వాపోతున్నారు. శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 15000 రూపాయలు చొప్పున పింఛన్ ఇస్తున్నారు. అది కాస్త 6000 రూపాయలకు చేశారు. అదేంటో తెలియదు మరి ఆ కంప్యూటర్ తీసుకుంటుందట..

కొంతమందికి 15,000 నుంచి 6 వేలకు అప్డేట్ అయిందని చెబుతున్నారు అధికారులు.

తొట్టంబేడు మండలంలో 6574 పెన్షన్లు ఉన్నాయి. అందులో 370 పెన్షన్లను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తొలగించింది. లివికలాంగుల పెన్షన్ కలిగిన వారు 217 మంది

వినికిడి లోపం కలిగిన వారు 129 మంది

కంటి చూపు లోపం ఉన్నవారు 16 మంది

మతిస్థిమితం లేని వారు ఎనిమిది మంది

ఎలా మండలంలో 370 పింఛన్లను తొలగించారు.

దీనితోపాటు వికలాంగుల పెన్షన్ నుంచి వృద్ధాప్య పెన్షన్ గా 68 మందిని మార్పులు చేశారు. ఇదేమిటి అని అడిగితే ఆ కంప్యూటర్ తీసుకుంటుంది అంటున్నారు.. దీంతో తొట్టంబేడు మండలంలో పింఛనుల సమస్యలపై కార్యాలయంలో బారులు తీశారు.

**ఎంపీడీవో సురేంద్రనాథ్ కథనం మేరకు వివరాలిలా...**

ఎంపీడీవో సురేంద్రనాథ్‌ను స్వర్ణ సాగరం వివరణ కోరగా.. నోటీసులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి రీ వెరిఫికేషన్ ఉంటుంది. వారు ప్రభుత్వం వారికి ఇచ్చిన నోటీసును. అంగవైకల్యం పర్సంటేజ్ సర్టిఫికెట్ ను, ఆధార్ కార్డును, కొత్తగా వచ్చిన పర్సంటేజ్ సర్టిఫికెట్ ను తీసుకుని ఎంపీడీవో కార్యాలయంలో అర్జీ రూపంలో సమర్పించుకోవాలని తెలిపారు.

**అర్హులు ఆందోళన పడొద్దు: భాను ప్రకాష్ రెడ్డి ఆర్డీవో, శ్రీకాళహస్తి.**

గత నెలలో జరిగిన వెరిఫికేషన్ ప్రక్రియలో చాలామంది అనర్హులుగా గుర్తించబడ్డారు. వైద్యాధికారులిచ్చిన వికలత్వ పర్సంటేజీల(40 శాతం కన్నా తక్కువ) ఆధారంగానే పెన్షన్లను నిలిపి వేసేందుకు చర్యలు చేపడుతున్నాం. నిజమైన అర్హులుగా ఉండీ, నోటీసులు అందుకున్న వికలాంగులకు అప్పీలు చేసుకునే అవకాశం ఇస్తున్నాం. ఆందోళన పడకుండా తిరుపతి సదరం క్యాంపులో వికలత్వ ధ్రువీకరణ పత్రాలు తీసుకొస్తే పెన్షన్లు పునరుద్ధరిస్తాం.

# బయోమెట్రిక్‌తో ఇబ్బంది పడుతున్న డ్వాక్రా మహిళలు

## సంఘమిత్ర సీసీలు తప్పుదాలవలనే మహిళలకు కష్టాలు

## కార్యాలయాలు చుట్టూ తిప్పించుకుంటున్న అధికారులు




స్వర్ణసాగరం– శ్రీకాళహస్తి

బయోమెట్రిక్ తో బెంబేళ్ళుతున్న డ్వాక్రా మహిళలు తప్పు ఒకరు చేస్తే శిక్ష మరొకరికి ఎవరో చేసిన తప్పిదాలకు శిక్ష మేము అనుభవించాల అంటూ వెలుగు మహిళలు బ్యాంకు, వెలుగు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.. బ్యాంకులో అప్పు తీసుకున్న డ్రో్కా మహిళలు తమ అప్పును పూర్తిగా చెల్లిస్తే మళ్లీ తిరిగి మీకు ముందు తీసుకున్న రుణము కంటే ఎక్కువగా పెంచి లోన్ ఇస్తానని బ్యాంకు మేనేజర్ లు చెప్పడంతో అప్పో సప్పు చేసి బ్యాంకులో తీసుకున్న అప్పును పూర్తిగా చెల్లించేస్తున్నారు. ఎక్కువ డబ్బులు వస్తుందని ఆశపడి ఉన్న అప్పును చెల్లించడానికి మరొకరి దగ్గర అప్పు తీసుకొచ్చి ఈ బ్యాంకు లోన్ కడతారు.. మరి అక్కడే మొదలైంది అసలైన చిక్కుముడి... ఒక్కొక్క సంఘంలో పదిమంది మహిళా సభ్యులు ఉంటారు. వారు తీసుకున్న బ్యాంకు రుణమును నెలనెలా కంతులు వారీగా చెల్లిస్తుంటారు. అయితే వాళ్లు చెల్లించిన తరువాత మిగిలి ఉన్న అప్పును ఒకేసారి జమ చేస్తే తిరిగి మళ్లీ మీకు లోన్ ఇస్తాము అనడంతో శ్రీకాళహస్తి మండలం, తొట్టంబేడు మండలం లో ఉన్న డ్వాక్రా సంఘాల మహిళలు బ్యాంకుల్లో తీసుకున్న రుణాన్ని పూర్తిగా బ్యాంకర్లకు జమ చేశారు. తిరిగిలోను కోసం వెళ్ళినప్పుడు మొదలైంది అసలైన తిరకాసు... మీకు లోన్ ఇవ్వాలంటే బయోమెట్రిక్ సమస్య ఉందని చెప్పడంతో ఒక్కసారిగా అవాక్కవుతున్నారు.

**బయోమెట్రిక్ సమస్య**

**సంవత్సర వార్షిక జీవనోపాదుల ప్రణాళిక**

ఈ పథకం కింద ప్రతి పంచాయతీలో ఉన్న మహిళా సంఘాల మహిళలకు అప్పట్లో సంఘమిత్రలు, సీసీలు కలిసి బయోమెట్రిక్ వేయించారు. అయితే వాళ్ళ కు అనుగుణంగా ఆ బయోమెట్రిక్ వేయించేటప్పుడు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో అప్పట్లో ఆ కార్యక్రమాన్ని తూతూ మంత్రంగానే నిర్వహించారు. అప్పట్లో వాళ్ల చేసిన తప్పిదాలే ఇప్పుడు మహిళ సంఘాల మహిళకు శాపాలుగా మారాయి..

తొట్టంబేడు మండలంలో 1012 మహిళా సంఘాలు ఉన్నాయి. వాటిలో సగానికి పైన ఈ సమస్య ఉంది. ప్రధానంగా ఈ సమస్య బ్యాంకు లింకేజీ పూర్తిగా కట్టేసిన తర్వాత తిరిగి లోను కోసం వెళ్ళినప్పుడే బయటపడుతుంది. అప్పటివరకు ఏ లబ్ధిదారు పేరు నమోదు కాలేదో ఎవరి కి ఈ ఈ కేవైసీ సమస్య ఉందో తెలియదు. అప్పట్లో ఈ కేవైసీ చేసేటప్పుడే ప్రతి సభ్యురాలు దగ్గర కు వెళ్లి ఇంకా మీకు బ్యాంకు లింకేజీ ఎంత ఉంది మీకు ఏ ఏ లోన్లు కావాలి అని అడిగి వాళ్లు వివరాలను నమోదు చేసుకుంటే ఇప్పుడు ఈ సమస్య వచ్చేది కాదు. మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎం సి పి )అని చెప్పి ఇందులో మీ పేరు నమోదు కాలేదు అని మహిళలకు బ్యాంకర్ల లోను పెట్టలేమని చెప్పడంతో నిరాశగా వెన్ను తిరుగుతున్నారు. ఈ సమస్య పైన ఉన్న ఉన్నతాధికారులు ఆరా తీసి ప్రతి ఒక అక్క చెల్లెమ్మలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

**ఏపీఎం నరసింహులు వివరణ**



స్వర్ణసాగరం ఏపిఎం నరసింహులనను వివరణ కోరగా గతంలో సర్వే చేసేటప్పుడు ఈ కేవైసీ సక్రమంగా నిర్వహించకపోవడం వలన సంఘమిత్ర సీసీల చేసిన తప్పిదాల వలన ఇప్పుడు ఈ డోక్రా మహిళలకు సమస్య వచ్చిందని వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రక్రియ చాలా మంచిది అక్రమాలకు తావు లేకుండా దొంగలను ఏరుపారేసే అవకాశం వచ్చింది. మొదట్లో కొంచెం ఇబ్బంది పడిన మంచి పరిణామమే అన్నారు.

# ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారింది. స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే... భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు ఫిరోజ్ గాంధీ ల పెద్ద కుమారుడు రాజీవ్ గాంధీ, భారతదేశ 7వ ప్రధానమంత్రి (గాంధీ – నెహ్రూ కుటుంబము నుండి మూడవ వాడు). 1984 , అక్టోబరు 31 న తల్లి మరణముతో ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989 , డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి అయిన అతి పిన్న వయస్కుడు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు(ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు.

1944వ సంవత్సరంలో ఇందిరాగాంధీ – ఫిరోజ్‌గాంధీ దంపతులకు పెద్ద కుమారునిగా ఆగస్టు 20,1944న రాజీవ్ గాంధీ జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని డెహ్రాడూన్‌లో పూర్తి చేసిన రాజీవ్, ఉన్నత విద్యాభ్యాసం ఇంగ్లండ్‌లో పూర్తి చేశారు. తరువాతి కాలంలో తను అత్యంత అభిమానించే 'ఫ్లైయింగ్' రంగంలో శిక్షణ పొందిన రాజీవ్‌గాంధీ, ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో పైలట్‌గా తన ఉద్యోగజీవితాన్ని ప్రారంభించారు. ఇంగ్లండ్‌లో చదువుతున్న సమయంలోనే రాజీవ్ ఇటాలియన్ యువతి అయిన సోనియాను ప్రేమించడం, తరువాతి కాలంలో పెళ్ళి చేసుకోవడం జరిగింది. మొదట్లో ఇందిరాగాంధీ రాజకీయ వారసుడుగా సంజయ్‌గాంధీనే అని అందరూ భావించారు. అదే విధంగా రాజకీయ వ్యవహారాలలోనూ, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలోనూ, పరిపాలనా వ్యవహారాలలోనూ సంజయ్‌గాంధీ జోక్యం అధికంగా వుండేది. రాజీవ్‌గాంధీ మాత్రం చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి కనబరచేవారు కాదు. అందుకే రాజీవ్ తనకిష్టమైన రంగంలో ప్రవేశించి పైలెట్‌గా ఉద్యోగం చేయనారంభించారు. 1980వ

# బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న -ఐసిడి ఎస్- సిపిపిఓ





**వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఆగస్టు 19**

వరదయ్యపాలెం మండలంలోని హెచ్ డబ్ల్యు అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడి కార్యకర్తలకు బాల్య వివాహాల పైన ఐసిడిఎస్ సిడిపిఓ దేవకుమారి బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. ముఖ్యంగా అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరం పూర్తి అయిన తర్వాత వివాహం చేయవలెనని తక్కువ వయసులో వివాహం అయినట్లయితే తక్కువ బరువు కలిగిన పిల్లలు జన్మించడం వికలాంగులైన పిల్లలు జన్మించడం గర్భస్రావం జరగడం తల్లి బిడ్డ మరణాలు సంభవించడం లాంటి సంఘటనలు జరగవచ్చని కాబట్టి బాల్య వ్యవహారాలు చేయరాదని తెలియజేయడం జరిగినది. అలానే ప్రజా ప్రగతి ట్రస్ట్ ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుటకు ప్రోత్సహించిన వారికి తల్లిదండ్రులకు చట్టపరమైన శిక్షలు విధిస్తారని బాల్య వివాహాల చట్టాల గురించి తెలియజేయడం జరిగింది. ప్రజా ప్రగతి ట్రస్ట్ మండల కోఆర్డినేటర్ %ూ%. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా 12 సంవత్సరాల నుంచి 21 సంవత్సరం వయసు కలిగిన బాల బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు గ్రామస్థాయిలో బాల్య వివాహాలు అనర్థాల పైన అవగాహన కలిగించాలని అదేవిధంగా విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనూ మరియు కళాశాల స్థాయిలోనూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి తెలియజేస్తూ విద్యార్థులకు విద్య పైన ఆసక్తి పెరిగి వారంట వారి ఉపాధి కల్పించుకునే మార్గాలను తెలియజేస్తూ ఉన్నత స్థాయికి వచ్చిన తర్వాత వివాహం చేసుకునే విధంగా ప్రోత్సహించడం వలన మరియు బాల్య వివాహాలకు సంబంధించి చట్టాల పైన అవగాహన కలిగించడం వల్ల బాల్య వివాహాలు అరికట్టవచ్చునని తెలియజేయడం జరిగినది . ఈ కార్యక్రమం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్ జ్యోతి, ప్రజా ప్రగతి ట్రస్ట్ నుండి వేణుగోపాల్, చెంచురామిరెడ్డి ,ఈశ్వరయ్య ఓంకార్ పాల్గొనడం జరిగినది.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవసరం



**డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ సుభాషిని, ఏఎన్ఎం కుసుమ కుమారి**

**స్వర్ణ సాగరం, ఓజిలి ఆగస్టు 19:**

విద్యార్థులు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్ట వచ్చునని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ సుభాషిని, ఏఎన్ఎం కుసుమ కుమారి అన్నారు. ఓజిలి మండలం అత్తివరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలను మంగళవారం వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం వైద్యులు మోహన్ రంగ, ప్రవీణ ఆదేశాల మేరకు ఈనెల 18 నుంచి 23 వరకు ప్రత్యేకంగా పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలను వేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులు పాఠశాలలో ఇళ్ల వద్ద మురుగునీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, మురికి గుంటలు, స్టీలు పాత్రలో నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. వీటిలో నీళ్లు నిలబడి దోమలు బుద్ధి చెంది లార్వాలను వ్యాపిస్తాయని తెలియజేశారు. మురికి గుంటలలో కిరోసిన్ వంటి పదార్థాలను చల్లి దోమలు లార్వాలను ధ్వంసం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రత్యేక క్యాంపులో భాగంగా 50 మంది విద్యార్థులకు టీకాలను వేయడం జరిగిందని వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శోభన కుమారి, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన 'కొరియా రిపబ్లిక్' కాన్సుల్ జనరల్







**- పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థపై ప్రశంస**

**శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఆగస్టు 19, 2025:**

చెన్నైలోని కొరియా రిపబ్లిక్ కాన్సుల్ జనరల్ చాంగ్ న్యాన్ కిమ్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. కొరియా ట్రేడ్-ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ (కోట్రా) అధికారులు, కొరియన్ వ్యాపార ప్రతినిధుల బృందంతో కలిసి విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్మెంట్) బోడ్గన్ జార్జ్ సాదర స్వాగతం పలికారు.

శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలపై సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వారికి సమగ్ర ప్రదర్శన ఇచ్చారు. వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, సామాజిక మౌళిక సదుపాయాలు, శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటు వలన ఒనగూరే నిర్దిష్ట ప్రయోజనాలను వివరించారు. ఎలక్ట్రానిక్స్ను ఉదహరిస్తూ, శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక సరఫరా గొలుసు, పర్యావరణ వ్యవస్థను హైలైట్ చేశారు. ఉత్సాహంగా చర్చల్లో పాల్గొన్న ప్రతినిధి బృందం, వివిధ ప్రశ్నల ద్వారా శ్రీసిటీలోని పలు పారిశ్రామిక జోన్లు, సామాజిక మౌళిక సదుపాయాలు, హరిత కార్యక్రమాలు తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. కాన్సుల్ జనరల్ పర్యటనపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కొరియా పెట్టుబడదారుల విశ్వాసాన్ని పెంచేందుకు ఇది సహకరిస్తుందని వ్యాఖ్యానించారు. 31 దేశాలకు చెందిన 240ం కంపెనీలకు నిలయంగా అత్యంత విలువైన పెట్టుబడి గమ్యస్థానంగా శ్రీసిటీ మారిం దన్న ఆయన, ఈ పయనంలో కొరియా కీలక పాత్రను ప్రస్తావించారు. ఆ దేశానికి చెందిన ఎల్జీ, సోలెం, హుండై ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్ ప్యుకోర్, పాలీమర్స్ వంటి ప్రఖ్యాత సంస్థలు విజయవంతంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతిని ప్రశంసించిన కాన్సుల్ జనరల్, కాన్సుల్ జనరల్ గా ఇది తన మూడవ పర్యటనగా గుర్తుచేశారు. ఎల్ జి ఎలక్ట్రానిక్స్ తో సహా పలు కొరియన్ సంస్థలు ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతను కొనియాడుతూ, రాష్ట్రంలోని రవాణా వసతులు, నైపుణ్యత, వివిధ వ్యాపార ప్రయోజనాలకు శ్రీసిటీ అద్దం పడుతుందన్నారు. పర్యటనలో భాగంగా ఎలక్ట్రానిక్స్, సోలెం పరిశ్రమ ప్రతినిధులతో కాన్సుల్ జనరల్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. శ్రీసిటీలో కొనసాగుతున్న ఎలక్ట్రానిక్స్, సోలం పరిశ్రమల నిర్మాణ పనులను పరిశీలించారు. కొరియన్ సంస్థల సీఈఓ లతో విందులో పాల్గొన్నారు. భారత్-కొరియా వ్యాపార సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో శ్రీసిటీ కీలక పాత్రను ఈ సందర్శన రుజువు చేస్తుంది.

# వధూవరులు"పల్లవి సాహిత్య"ఉమా చంద్ర శేఖర శాస్త్రి" దంపతులను ఆశీర్వదించిన బంధుమిత్రులు

**పేదూరు సీఈవో రమణమూర్తి కుటుంబంలో పెండ్లి సందడి**

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 19**



పేదూరు మాజీ కరణం దివంగత ప్రాత దశరథ రామమూర్తి మనుమరాలు మరియు పేదూరు పిఏ సి ఎస్ సీఈవో రమణమూర్తి వసంత లక్ష్మి పుత్రిక పల్లవి సాహిత్య తిరుపతి తిరుచానూరు వాస్తవ్యులు జొన్నలగడ్డ మల్లికార్జున శర్మ ఇందిరల జేష్ఠ పుత్రుడు ఉమా చంద్రశేఖర శాస్త్రి వివాహం ఆగస్టు 15 న నెల్లూరు స్టోన్ హౌస్ పేట లోని తవ్వ రంగయ్య కళ్యాణ మండపంలో వైభవంగా నిర్వహించారు. నూతన వధూవరులను కుటుంబీకులు బంధుమిత్రులు సహచర ఉద్యోగులు శ్రేయోభిలాషులు విచ్చేసి ఆశీర్వదించారు

# "54 వ సారి రక్తదానం చేసిన కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్ర"



**నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 19**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, శ్రీ పొట్టిశ్రీరాములు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడు మరియు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్ర ప్రసాద్ సంవత్సరానికి 4 సార్లు రక్త దానం చేయాలనే లక్ష్యంతో ఈ సంవత్సరము క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా 3 వ సారి తమ మిత్రులతో కలిసి 19.08.2025 వ తేదీన 54 వ సారి రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. ప్రతి సంవత్సరం 16000 కు పైగా రక్త దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు. సహజంగా వాతావరణం మారినప్పుడల్లా ప్రజల ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపుతుందని, వైరల్ ఫీవర్స్ వలన రక్తకొరత, ప్రతి ఒక్కరు తమ మిత్రులను, బందువులను రక్తదానం మీద అవగాహన కలిగించి వారిని రక్తదాతలుగా చేసి సమాజానికి మంచి జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి కేశవులు, వి నవీన్, జి వాసు, నవీద్ తదితరులు రక్తదానం చేశారు. కె. పొలయ్య, క్రిష్ణ మూర్తి, చింతగుంట శ్రీనివాసులు, రెడ్ క్రాస్ సెక్రటరీ పి. మస్తానయ్య మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని దాసరి రాజేంద్రప్రసాద్ సేవలను కొనియాడారు.

# వెంకటగిరి లో వైభవంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం





**స్వర్ణసాగరం-వెంకటగిరి**

వెంకటగిరి లో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 186 ఏళ్లు సందర్భంగా పట్టణంలోని ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు ఐక్యతతో నిరుపేదలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండు శ్రీరాం మందిరం ఎదుట నిరుపేదలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు, ఖాన్స్ బాషా, జనరల్ సెక్రెటరీ, మల్లికార్జున్ సునీల్, బాబర్ రజాక్, కమిటీ సభ్యులు, ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ నాయకులు పాల్గొన్నారు.

అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎస్ కే బాబర్ గారు ని ఫోటోగ్రాఫర్ కుటుంబ సభ్యులు ఆయనను పూలమాలతో, శాలువలతో ఘనంగా సత్కరించారు.

ఫోటోగ్రఫీ ఆగస్టు 19న నేటికీ 186 ఏళ్ళు నేపథ్యంలో ఆ మహనీయులు ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు స్మరించుకుంటూ నివాళులర్పించారు.

స్వర్ణసాగరం



# నాయుడుపేటలో భారీ వినాయక విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు..



### భారీగా విరాళం ఇచ్చిన బలిజ యువత సంఘం.

### బలిజ సంగం ప్రెసిడెంట్ పగడాల శివ ప్రదీప్ గారు మరియు సహాయ కార్యవర్గ సభ్యుడు హంస పృథ్వి చంద్.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 19.

తిరుపతి జిల్లా నాయుడుపేటలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్ లో సినిమా సెట్టింగులతో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నాయుడుపేట వినాయక చవితి కమిటీ సభ్యులు సన్నాహాలు ప్రారంభించారు. ఈనెల 27వ తేదీ వినాయక పండుగ సందర్భంగా ఏర్పాటు చేయనున్న భారీ వినాయక విగ్రహాన్ని హైదరాబాద్ నుండి తెప్పించనున్నారు..వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు బెంగాల్ వారి చే భారీ సెట్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పొట్లపూడి రాజేష్ కు నాయుడుపేట బలిజ సంగం ప్రెసిడెంట్ పగడాల శివ ప్రదీప్ గారు మరియు సహాయ కార్యవర్గ సభ్యుడు హంస పృథ్వి చంద్ గారు తమ వంతు వినాయక చవితికి కి పూజ నిమిత్తం 30000 రూపాయలు ఇవ్వడం జరిగింది..

# ప్రపంచ శాంతికి కృషి చేస్తున్న సంస్థ బ్రహ్మాకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం



నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 19.

ప్రపంచంలోని అన్ని దేశాలు మనుషులందరూ శాంతితో జీవించాలని బ్రహ్మాకుమారి ఐశ్వర్య విశ్వవిద్యాలయం కృషి చేస్తుందని సంస్థ సౌత్ జోన్ బెంగళూర్ ఇంచార్జ్ అంబికా దీదీ అన్నారు. మంగళవారం వేదాయపాలెం బ్రహ్మాకుమారి ఐశ్వ విశ్వవిద్యాలయంలో ఈశ్వర్య విశ్వవిద్యాలయంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవులు ఆశ మోహము స్వార్థం వదులుకొని శాంతితో జీవించాలని ఆమె కోరారు. కొన్ని దేశాలు యుద్ధాలు చేసి ఆస్తి నష్టం జనన నష్టం సంభవించిన అనంతరం శాంతి కోరు కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . చిన్నతనం నుండి విద్యార్థులో నైతిక విలువలుపెంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నృత్య ప్రదర్శించిన చిన్నారులను ఆమె సత్కరించారు భగవద్గీత శ్లోకాలు అవలీలగా చెప్పిన ఒకటో తరగతి విద్యార్థి ధృవ కుమార్ రాజును ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ బ్రహ్మాకుమారి ప్రసన్న.. రాధిక శిరీష సుప్రియ. ల తో పాటు గూడూరు బుచ్చిరెడ్డిపాలెం విడవలూరు తదితర ప్రాంతాలకు చెందిన బ్రహ్మకుమారిస్ పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఫోటో స్టూడియోలో ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధం



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం రోజున ఫోటో స్టూడియో స్టార్ట్ సర్క్యూట్తో దగ్ధమవడం బాధాకరమని చిత్తూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ బాధను వ్యక్తం చేశారు.

పూతలపట్టు స్వర్ణ సాగరం ఆగస్టు 19

పూతలపట్టు మండల కేంద్రంలోని పంచాయతీ దుకాణ సముదాయము నందు సాయి ఫోటో స్టూడియో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నిన్న సాయంత్రం కాణిపాకంలో పెళ్లి కార్యక్రమంలో పాల్గొనేందుకు స్టూడియో బృందం వెళ్లారు. కార్యక్రమం ముగించుకొని తిరిగి దుకాణ యజమాని ఇంటికి బయలుదేరగా అక్కడ పని చేస్తున్న వర్కర్లు స్టూడియో దగ్గరకు వచ్చి ఓపెన్ చేయగా లోపల మొత్తం పొగతో కమ్ముకుని ఉంది. గమనించిన వర్కర్లు తన యజమాని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు సమాచారం అందుకున్న యజమాని దాము షాపు వద్దకు వచ్చి చూడగా ఎలక్ట్రానిక్ పరిగణన పరికరాలు కాలిపోయినట్లు తెలిపారు. ఈ ఫోటో స్టూడియో ద్వారా నలగరికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు వీడియో అండ్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా చిత్తూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ముందుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ సెక్రటరీ ఎస్ ఎల్ వి శంకర్ లోకనాథ్ రాజు పూతలపట్టు ఫోటోగ్రాఫర్ రమణ తదితరులు పాల్గొన్నారు

# లంకా చెంచు కుమార్‌కి రెండు ఎకరాల భూమి ఇవ్వాలి

స్వర్ణసాగరం-వెంకటగిరి

వెంకటగిరి పట్టణం నందు గల ఆర్ఎంబి గెస్ట్ హౌస్ నందు దళిత సంఘాలు వామపక్ష పార్టీలతో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లంక చెంచు కుమార్ కు గత శ్రీ పోలేరమ్మ జాతర లో పోలీసుల తీరు తో జరిగిన అన్యాయం పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో గత సంవత్సరం 2024 సెప్టెంబర్ నెలలో జరిగిన శ్రీ శ్రీ పోలేరమ్మ జాతరలో కాంపాలెం దళితవాడకు చెందిన లంక చెంచు కుమార్ ని పోలీసు వారు అనూచితంగా దాడి చేసి కొట్టి గాయపరచి హాస్పిటల్ చేశారు. సదరు పోలీసు వారి మీద అట్రాసిటీ కేసు పెట్టడం జరిగింది పలు దళిత సంఘాలు ప్రజా సంఘాలు బాధితుడికి న్యాయం జరగాలని సదరు పోలీసులను విధుల నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ. ఆందోళన కార్యక్రమాలు చేయగా ఆ విషయంలో పోలీసుల ఉన్నతాధికారులు మరియు శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ కేసుని ఉపసంహరించుకోవాలని బాధితుడైన లంక చెంచుకుమారుకు మున్సిపాలిటీ పరిధిలో ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని మరియు ప్రభుత్వ భూమి రెండు ఎకరాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు వారు ఇచ్చిన హామీ ప్రకారం బాధితులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు ఇప్పటికీ అనేక దఫాలుగా ఆ విషయంలో అధికారుల వద్దకు మరియు ఎమ్మెల్యే గారి వద్దకు తిరిగినప్పటికీ బాధితులకు ఎలాంటి సహాయము అందలేదు బాధితుడికి వెంటనే ఇచ్చిన హామీ ప్రకారము వెంకటగిరి మున్సిపాలిటీలో ఉద్యోగం మరియు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాము బాధితులకు వెంటనే న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలు జరపడానికి అన్ని దళిత బహుజన వామపక్ష





ప్రజాసంఘాలు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లిపాటి రవి,సిపిఎం వడ్డిపల్లి చెంగయ్య రైతు కూలీ సంఘం వివి రమణయ్య అంబేద్కర్ ధర్మ పోరాట సమితి గుండోలు గోపాల్ బహుజన కళాకారుడు కె చెంచు కృష్ణయ్య దళిత నాయకులు డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సిసి-పియు ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన.!

### ఐ ఇ సి క్యాంపెయిన్ కార్యక్రమం.!

### సి సి పి యు మేనేజర్ కే. బాలాజీ..

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 19.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈరోజు నవ-జీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును దొరవారిసత్రం లోని " ఎం జె పి జూనియర్ కళాశాల " నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ - యమ్. తిరుపతయ్య, వైస్ ప్రిన్సిపాల్ యమ్.




సుజీవనరావు, లెక్చరర్ పి. కస్తూరి బాబు, ఓ.ఆర్.డబ్ల్యూ - వి.ఐశ్వర్య , ఎ.యన్.యమ్- జి. శ్రీ లత, పి.ఇ లు మరియు 90 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. తదుపరి నెలబల్లి ఏరియా లో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 60 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 13 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

# గణనాధుని బ్రహ్మోత్సవాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కి ఆహ్వానం



కాణిపాకం, ఆగస్టు 19: స్వర్ణ సాగరం

గణనాధుని బ్రహ్మోత్సవాలకు దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కి ఆహ్వానం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి 2025 వ సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ని మంగళవారం విజయవాడ గొల్లపూడి లోని కమిషనర్ కార్యాలయం నందు మర్యాదపూర్వ కలిసి ఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించిన దేవస్థానం ఏఈఓ ధనుంజయ, ఈ కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు, తదితరులు ఉన్నారు

# ముక్కంటికి లక్ష విరాళం

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి



స్థానిక శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి విజయవాడకు చెందిన బొమ్మరాజు రఘునాధరావు కుటుంబం మంగళవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఏఈవో మోహన్ కు అందజేసి నిత్యాన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా సూచించారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం కల్పించారు.

# రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని,రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని కలిసిన శాసనసభ్యులు మురళీమోహన్

### మంత్రులను కాణిపాకం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఎమ్మెల్యే





ఐరాల ఆగస్టు 19 స్వర్ణ సాగరం

ఐరాల,కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని,రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ని పూతలపట్టు శాసనసభ్యులు.డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆహ్వానించారు. మంగళవారం విజయవాడ ఏపి సచివాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కాణిపాకం బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందించారు. ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 16వ తారీఖు వరకు జరిగే శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం మంత్రికి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే మురళీమోహన్ అందజేయగా, ఆలయ వేద పండితులు వేద ఆశీర్వాదం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు, కాణిపాకం దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు మరియు ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# కాకాణి పూజితమ్మతో భేటీ అయిన నాయుడుపేట వైసిపి నేతలు.

## సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కెలివిటీ సంజీవయ్య.





స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 19.

మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి కి కోర్టు బెయిల్ ఇచ్చి నేడు విడుదల కానున్న సందర్భంగా వారి కుమార్తె కాకాని పూజితమ్మ తో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య మరియు నాయుడుపేట వైసిపి నాయకులు భేటీ అయ్యారు. సంజీవయ్య వెంట పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి , సూళ్లూరుపేట ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి , దొరవారిసత్రం మండల సీనియర్ నాయకులు వేణుంబాక మునుస్వామి నాయుడు , లక్ష్మిప్రసన్న రెడ్డి ఉన్నారు.

# పోలీస్, ఆరోగ్య, ఫైర్ శాఖావారు మాక్ డ్రిల్





కాణిపాకం, ఆగస్టు 19 స్వర్ణ సాగరం

పోలీస్ శాఖ ఆరోగ్య శాఖ ఫైర్ శాఖ మాక్ డ్రిల్ . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా మంగళవారం కాణిపాకం దేవస్థానం నందు పోలీసు శాఖ, ఆరోగ్యశాఖ, ఫైర్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది, క్యూలైన్లు, తదితర ప్రదేశాల్లో పర్యటించి వివిధ అంశాలపై దేవస్థానం పెంచల కిషోర్ తో చర్చించారు, ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ నందకిషోర్, డీఎస్పీ సాయినాథ్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ సిబ్బంది, కాణిపాకం ఎస్సై, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ కి శిక్షణ కార్యక్రమం





వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఆగస్టు 19

వరదయ్యపాలెం మండలంలోని హెచ్ డబ్ల్యు అంగన్వాడీ కేంద్రం నందు ప్రజాప్రగతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అంగనవాడి వర్కర్స్ కు పూర్వ ప్రాథమిక విద్య పైన శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాస్త్రీయ పరిజ్ఞానం, భాష ఆటలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా చెంచురామిరెడ్డి , సుబ్రహ్మణ్యం మరియు నాగరాజు శిక్షణ ఇవ్వడం జరిగినది. తర్వాత ఐసిడిఎస్ సిడిపిఓ దేవకుమారి పిల్లలలో మానసిక, శారీరక, మేధా అభివృద్ధి కొరకు,పిల్లల్లో దాగివున్న అంతర్గత నైపుణ్యాలను గుర్తించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది మరియు అంగన్వాడి పిల్లలు ప్రాథమిక పాఠశాలలో చేరే సమయానికి రావలసినటువంటి విద్యా స్థాయి అందుకునే విధంగా పిల్లలకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగినది. తర్వాత అంగన్వాడి సూపర్వైజర్లు యమునా, జ్యోతి మరియు శిల్ప మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం మా అంగన్వాడీ టీచర్లకు మార్గదర్శకంగా ఉంటుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రగతి ట్రస్ట్ నుండి ఓంకార్,ఈశ్వరయ్య వేణుగోపాల్ మరియు అంగనవాడి వర్కర్స్ 48 మంది పాల్గొనడం జరిగినది .

# వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి... డి.ఎస్.పి నరసింహమూర్తి



స్వర్ణసాగం -శ్రీకాళహస్తి

వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుకు ప్రభుత్వం సిం గిల్ విండో విధానం అమలులోకి తెచ్చింది. పోలీసులు అనుమతులు పొందిన తరువాత మాత్రమే విగ్రహాలు ఏర్పాటుచేయాలని డీఎస్పీ కే.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసేవారు శ్రీకాళహస్తి ఆర్డిఓ ద్వారా సింగల్ విండో విధానంలో అనుమతులు తీసుకునే విధంగా ఏర్పాటు చేశారు. సింగిల్ విండో ద్వారా వినాయక మండపాలు ఏర్పాటు కోసం ఆర్డీవో కి కమిటీ వివరాలు, ఏప్రాతంలో ఏర్పాటుచేస్తున్నారు అనే చిరునామా, పోలీసు స్టేషన్ పరిధి,విగ్రహానికి సంబంధించిన వివరాలు అందజేయాలి. నిమజ్జనం ఎక్కడ చేస్తారు, ఎప్పుడు చేస్తారు, ఎప్పుడు తీసుకెళతారు అనేది కూడా దరఖాస్తులో పూర్తిచేయాలి. వినాయక విగ్రహాలు రహదారులపై ఏర్పాటు చేయరాదని, వాహనాల రాకపోగాలకు అంతరాయం కలిగించరాదన్నారు.అదేవిధంగా వినాయక చవితిలో డీజే లకు టపాకాయలకు అనుమతి లేదు. పండగ సందర్భంగా ఇతర మతస్థులను కించపరచడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు చేపడితే కఠిన చర్యలు తప్పదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి కే. నరసింహమూర్తి హెచ్చరించారు. పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



బంగారుపాలెం.స్వర్ణ సాగరం.ఆగస్టు 19

బంగారుపాళ్యం మండల పరిధిలోని ఈచనేరిపల్లి గ్రామానికి చెందిన శంకరయ్య కుమారుడు సురేంద్రబాబు సోమవారం మధ్యాహ్నం మామిడి తోపులో అతిగా మద్యం సేవించిఇంటి ముందర ఉన్న దిన్నెపై ఉన్న పురుగులు మందు డబ్బా మందుఅనుకుని తాగడం తో కుటుంబ సభ్యులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి గా ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మంగళవారం మరణించినాడు మృతిని తండి శంకరయ్య పిర్యాదు మేరకు బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఎన్ ఎస్ స్కూల్ విద్యార్థి శ్రీకృతి సిల్వర్ మెడల్




స్వర్ణసాగరం- వెంకటగిరి

ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో బి ఎన్ ఎస్ స్కూల్ విద్యార్థికి సిల్వర్ మెడల్ ఒంగోలులో జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ నందు వెంకటగిరి పట్టణంలోని బిఎన్ఎస్ పాఠశాల విద్యార్థి అన్నదానం శ్రీకృతి. సిల్వర్ మెడల్ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ విజయానికి కారణమైన %బూ% స్పోర్ట్స్ అకాడమీ కరాటే కోచ్ శివశంకర్ ని మరియు విద్యార్థి శ్రీకృతిని.కరస్పాండెంట్ ఫణిరాజశంకర్ అభినందించారు.తమ పాఠశాల విద్యార్థిని గతంలో కూడా సినీ హీరో సుమన్ చేతుల మీదుగా కరాటే విభాగంలో పురస్కారం పొందారని గుర్తుచేశారు. ఆర్చరీ మరియు కరాటే విభాగంలో పలు మెడల్స్ సాధించిన విద్యార్థి శ్రీకృతిని. మరో మారు అభినందించారు. తమ పాఠశాలలో విద్యతోపాటు. డాన్స్,కరాటే,సంగీతం, లాంటి ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా విద్యార్థినీ,విద్యార్థులకు తర్ఫీదును ఇచ్చి, జిల్లా రాష్ట్రస్థాయిలలో జరిగే కాంపిటేషన్ పోటీలకు పంపడం జరుగుతుందని తెలియజేశారు.

# రైతులకు ఈ-పంట నమోదు తప్పనిసరి



## దక్కిలి ఏవో- శిరీష

స్వర్ణసాగరం ప్రతినిధి దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి మండలం మోపూరు,నడింపల్లి గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖ సిబ్బంది వారిచే,పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శిరీష మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ కాలం నందు పంట వేయు ప్రతి రైతు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఈ పంట నమోదు చేపించుకోవాలని,ఈ-పంట నమోదు ద్వారానే వ్యవసాయ శాఖ ప్రభుత్వ పథకములు వర్తిస్తాయని, కావున ప్రతి రైతు ఈ-పంట నమోదును చేసుకోవాలని తెలియజేశారు.ప్రస్తుతం వరి పైరు పై వచ్చే పురుగు మరియు తెగుళ్ళ గురించి రైతులకు అవగాహన కల్పించారు.అన్నదాత సుఖీభవ మరియు పి.యం కిసాన్ రానివారు తగు పత్రాలతో రైతుసేవ కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శివకుమార్, మోపూరు మరియు నడింపల్లి గ్రామ రైతులు,ప్రజలు, తదితరులు పాల్గొనారు.

# వినాయక మండపాలకు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి



## దక్కిలి ఎస్సై శివశంకర్ రావు

స్వర్ణ సాగరం ప్రతినిధి దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి మండలం సదరు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ శివశంకర్ రావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా దక్కిలి మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో నిర్వహించే గణేష్ మండపాలకు పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతులు పొందాలని వినాయక విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులకు తెలియజేశారు.అదేవిధంగా గ్రామాలలో డీజేలకు,లౌడ్ స్పీకర్ల వినియోగం,శబ్ద కాలుష్య నియంత్రణ, మండపాల వద్ద భద్రత పారిశుధ్య పరిరక్షణ,తప్పనిసరిగా పాటించాలని పై తెలుపబడిన నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే డీజేలను సీజ్ చేసి,కమిటీ నెంబర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని దక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రావు హెచ్చరించారు.

# ఎ.పి.ఆర్.టీ.సి చైర్మన్ కొనకళ్ల నారాయణ రావును కలసిన చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 19

చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం సన్యాసి పల్లె కు చెందిన కె.గుణశేఖర్ ఏపిఎస్ ఆర్టిసి తిరుమల డిపోలో డ్రైవర్ గా పనిచేస్తూ 2021లో మరణించినాడు.అతని కుటుంబ సభ్యులలో అతని కుమారుడు కె.త్రివిక్రంకు ఆర్.టి.సిలోఉద్యోగం ఇప్పించమని ఆంధ్రప్రదేశ్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు గౌడ్ ను మచిలీపట్నం వారి స్వగృహంలో కలసి వినతిపత్రం సమర్పించి న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ ఈడిగ సాధికారిక సమితి అధ్యక్షులు బుసా నాగరాజు గౌడ్ సానుకూలం గా స్పందించి న మంత్రి తరవాత పుష్పం గుచ్చం అందచేసి శాలువా కప్పి సత్కరించిన చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్,సభ్యులు కొత్తపల్లి రెడ్డెప్ప గౌడ్,పి.వెంకటరమణ, అర్జీ దారు కె.త్రివిక్రం లు

## నాయుడుపేటలో గాన ర్యాలీ నిర్వహించిన నాయుడుపేట ఫోటోగ్రాఫర్లు..




స్వర్ణ సాగరం(నాయుడుపేట )ఆగస్ట్ 19.

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మంగళవారం నాయుడుపేట పట్టణంలోని ఫోటోగ్రాఫర్స్,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నాయుడుపేట పట్టణంలో గాంధీ పార్క్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది.అనంతరం ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ రంగానికి చెందిన ప్రముఖులను స్మరిస్యాలీ నిర్వహించారు.గాంధీ మందిరం నుండి ప్రారంభమై,ప్రధాన వీధులైన బజారు వీధి మీదబస్టాండ్ వరకు కొనసాగింది.ర్యాలీలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు,ఫోటోగ్రఫీకి సంబంధించిన నినాదాలు చేసూముందుకు సాగారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగోగ్రఫీ కళ యొక్క ప్రాముఖ్యతను,దాని చరిత్రను అభివృద్ధినిహొవివరిస్తూహొప్రజలకు అవగాహన కల్పించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించి అనంతరం డి.ఎస్.ఆర్ కళ్యాణమండపం నందు సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషనాయకులుకే.ధర్మయ్య,సిహెచ్ శివకుమార్, సిహెచ్.రవికుమార్,బి వెంకటేశ్వర్లు,సుధా,కిషోర్,మధు, సునీల్,అనిల్,ఖలీల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సేవా పథకం అవార్డు గ్రహీత డాక్టర్ శిరీష కు సన్మానం





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 19

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శిరీష కు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా, చిత్తూరు డిటిసి మైదానంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులమీదుగా, సేవా పథక అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్థానిక శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ వేదికలో పాల్గొన్నారు. తమ ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ శిరీష కు సేవా పథక అవార్డు రావడంతో బంగారుపాలెం ప్రభుత్వ హాస్పిటల్స్ సిబ్బంది మంగళవారం శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ శిరీష మాట్లాడుతూ, వైద్య సేవల పట్ల ప్రభుత్వం తనను గుర్తించి సేవా పథక అవార్డును ఇవ్వడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ రాఘబావన, హాస్పటల్ సిబ్బంది, 104 - 108 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ అవార్డు గ్రహీత ఎంపీడీఓ కె.సురేష్ బాబుకు ఘన సన్మానం

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 19.



వృత్తిరీత్యా విశిష్ట సేవలు అందించి 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఆనం రా వం నా రా య ı ణ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డు,ప్రశంసా పత్రం అందుకున్న నాయుడుపేట ఎంపీడీవో కే సురేష్ బాబును నాయుడుపేట ఎంపీపీ గురుకుల ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎంపీడీవో కె సురేష్ బాబుకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మల్లు గోపాల్, కార్యదర్శులు గోవిందయ్య,భారతి, సుజాత,వెంకటేశ్వర్లు,నరేష్ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇప్పించండి

### - టిడిపి సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు,



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియలో కొంతమందికి పింఛన్లు రద్దు కావడం పట్ల స్థానికంగా నిరుపేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్హత ఉన్నవారికి అన్యాయం జరుగుతున్నదని, పింఛన్లను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చూడాలని టిడిపి సీనియర్ నాయకులు, తొట్టంబేడు మాజీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మండల కార్యాలయంలో ఎంపీడీవో పి. సురేంద్రనాథ్‌ను కలిశారు. ఈ సందర్భంగా గాలి మురళినాయుడు మాట్లాడుతూ %–% "పింఛన్లు పొందుతున్న వారిలో నిజమైన నిరుపేదలు చాలా మంది ఉన్నారు. వారిని తప్పుగా జాబితా నుంచి తొలగించడం సరైన పని కాదు. ప్రభుత్వం ఈ విషయంలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్నవారికి మళ్లీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు.అతను మ–రోవైపు "తప్పు చేసిన వందమంది తప్పించుకున్నా పర్వాలేదు, కానీ ఒక్క నిర్దోషి నిరుపేదకు కూడా శిక్ష పడకూడదు" అన్న సత్యాన్ని గుర్తు చేస్తూ, లబ్ధిదారులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. మురళినాయుడు అన్నారు – "పింఛన్ అనేది నిరుపేదలకు జీవనాధారం. వృద్ధులు, విధవలు, దివ్యాంగులు ఈ పింఛన్లపై ఆధారపడి బతుకుతున్నారు. వారికి అన్యాయం జరగడం సమాజానికి సిగ్గుచేటు. ప్రతి ఒక్క అర్హుడు పింఛన్ పొందేలా చేయడం ప్రభుత్వ బాధ్యత" అని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పింఛన్లు రద్దు కావడంతో మండల కార్యాలయానికి విచారంగా వచ్చిన లబ్ధిదారులను పరామర్శించారు. వారితో మాట్లాడుతూ %–% "మీ సమస్య పరిష్కారం అయ్యే వరకు నేను మీ వెంట ఉన్నాను. అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తప్పకుండా న్యాయం జరిగేలా కృషి చేస్తాను" అని భరోసా ఇచ్చారు.స్థానిక ప్రజలు కూడా మురళినాయుడు చర్యలను అభినందించారు. "ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మాకు అండగా నిలిచిన నాయకుడు చాలా అరుదు. మురళినాయుడు జోక్యంతో మా సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకం ఉంది" అని లబ్ధిదారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు టిడిపి కార్యకర్తలు, స్థానిక పెద్దలు కూడా హాజరయ్యారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందే వరకు పోరాటం కొనసాగిస్తామని మురళినాయుడు స్పష్టంచేశారు.

# రాజీవ్ టెక్నాలజీ తాగునీటి పథకానికి గ్రహణం

- దాహార్తితో అల్లాడుతున్న 14 గ్రామాల పల్లె జనం
- 27 ఏళ్లుగా ఒక్కరికే నిర్వహణ బాధ్యత- ఏడాదికి రూ 4-రూ5 లక్షలకు పైగా నిర్వహణ ఖర్చు.







పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు19.

దూర ప్రాంత మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు పుష్కలంగా త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రాజీవ్ టెక్నాలజీ మంచినీటి పథకానికి గ్రహణం పట్టింది. త్రాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో పాటు 27ఏళ్లుగా ఓ పెత్తందారుడికి నిర్వహణ బాధ్యతలు అప్పగించడం వల్ల ఏడాదికి రూ 4 నుండి రూ 5 లక్షలు నిర్వహణ ఖర్చు చేసినట్లు సంబంధిత శాఖ రికార్డులు చెబుతున్నాయి. 1998లో మండలంలోని రోసనూరు, రాజుపాలెం, కిష్టప్పకండ్రిగ, కానూరు, పెన్నేపల్లి, బంగారంపేట, మోదుగులపాలెం, నందిమాల తదితర గ్రామాలకు స్వర్ణముఖి నది నుండి త్రాగునీరు అందించేందుకు రూ1.8 కోట్లు నిధులతో రాజీవ్ టెక్నాలజీ మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. చెంబడిపాలెం గ్రామ సమీపంలోని స్వర్ణముఖి నదిలో త్రాగునీటి మోటార్లు ఏర్పాటు చేసి అక్కడి నుండి పైపులైన్ ద్వారా మండలంలోని 14 గ్రామాలకు రాజీవ్ టెక్నాలజీ పథకం కింద త్రాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ పథకం మెయింటెనెన్స్ కు ఏడాదికి రూ 4నుండి రూ5లక్షలతో పాటు విద్యుత్ ఛార్జీలకు మరో రూ7 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ పథకం తొలి దశలో అన్ని గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేసిన నిర్వాహకులు గత కొన్ని ఏళుగా నిర్వహణ విఫలం కావడంతో పల్లెజనులు దాహార్తితో అలమటిస్తున్నారు.

బావినీరే శరణ్యం...రాజీవ్ టెక్నాలజీ త్రాగునీటి పథకం కింద మారుమూల గ్రామాలకు మంచినీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు ఆర్భాటం చేస్తున్నప్పటికీ మోదుగులపాలెం గ్రామానికి దశాబ్దాలుగా మంచినీరు సరఫరా నిలిచిపోవడంతో అక్కడి ప్రజలకు బావినీరే శరణ్యం అయింది. స్వర్ణముఖి నది నుండి మంచినీరు సరఫరా చేసే పైపులైన్ పలుచోట్ల మరమ్మతులకు గురి కావడంతో పాటు బాధ్యతలేని నిర్వహణతో దశాబ్దాలుగా తాగునీరు పూర్తిగా గ్రామానికి నిలిచిపోయింది. అలాగే నందిమాల ఓడిపోడి రోసునూరు రాజుపాలెం గ్రామాలకు కూడా త్రాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో గత కొన్నిళ్ళుగా మారుమూల గ్రామాల్లో త్రాగునీటి ఇద్దరితో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఎక్కువ మంది ప్రజలు ప్రతిరోజు 15 రూపాయలు చొప్పున వాటర్ క్యాన్లు కొనుగోలు చేసుకుని వినియోగించుకుంటున్నారు మరికొన్ని చోట్ల త్యాగణం ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులను వినియోగించుకుంటున్నారు రాజీవ్ టెక్నాలజీ పథకానికి ఉన్న విద్యుత్ మోటర్లు తరచూ మరమ్మత్తులకు గురికావడం పైపులైన్ దెబ్బతినడం చాలా కాలంగా నిర్వహణ బాధ్యతలు ఒకరికి అప్పగించడం పలుచోట్ల పైపులైను లీకేజీ వల్ల నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో దూర ప్రాంతాలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది.

దశాబ్దాలుగా శాసిస్తున్న అధికార పార్టీ నిర్వాహకుడు...

రాజీవ్ టెక్నాలజీ త్రాగునీటి పథకం నిర్వహణ బాధ్యతలను గత 27 ఏళ్లుగా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడికి అప్పగించడం విశేషం. రోసనూరు గ్రామానికి చెందిన రాజు టెక్నాలజీ మంచినీటి పథకం నిర్వాహకుడు ప్రతి ఐదేళ్లకు ప్రభుత్వం మారినప్పుడల్లా పార్టీ మారుతూ..జెండాను మారుస్తూ... అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాజీవ్ టెక్నాలజీ మంచినీటి పథకం నిర్వహణను కొనసాగిస్తున్నాడు. అందువల్ల ఉన్నత స్థాయి అధికారులను కూడా శాసిస్తూ మారుమూల గ్రామాలకు నిరంధించే లక్ష్యాన్ని నీరుగారిస్తున్నాడు. తద్వారా నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైపులైన్ విద్యుత్ మోటర్లు పలుమార్లు మరమ్మతులకు గురి అవుతున్న స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే త్రాగునీటి పథకానికి గ్రహణం పట్టిందని పలు గ్రామాల ప్రజలు బాహాటకంగా విమర్శిస్తున్నారు. తాగునీటి సమస్యపై గ్రామస్తులు ఫిర్యాదు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా మంజూరవుతున్న మెయింటినెన్స్ నిధులకు మాత్రం లెక్కలు రికార్డులు చేరుతున్నాయి. కానీ దూర ప్రాంత గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేయడంలో విఫలమైనట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రాజీవ్ టెక్నాలజీ తాగునీటి పథకం సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు19.

మండల కేంద్రమైన పెళ్ళకూరులోని చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ప్రాంగణంలో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత చర్మ మరియు చిన్న పిల్లల వ్యాధుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్ళకూరు పరిసర ప్రాంతాల నుంచి అనేకమంది వ్యాధిగ్రస్తులు శిబిరానికి విచ్చేసి చర్మ సమస్యలు, చిన్న పిల్లలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ సి. కీర్తి తేజ ఎండి పీడియాట్రిక్స్, డాక్టర్ చాగనం కావ్య ఎండీ డివిఎల్ ఆధ్వర్యంలో పెళ్లకూరు లోని చాగణం ట్రస్ట్ ఆవరణలో ఏర్పాటు చేశామని మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరిశంకర్, సీఈవో సీతారామ నాయుడు విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాక్ మెన్ పరివర్తన్ ఫౌండేషన్ దాతృత్వం

**స్వర్ణ సాగరం- ఏర్పేడు,**



ఏర్పేడు మండలం పాగాలి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు త్రాగునీటి సమస్య లేకుండా చేయడానికి రాక్ మెన్ పరివర్తన్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. పాఠశాలకు తక్షణమే కొత్తగా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని కూడా అందజేశారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు చేపట్టబడింది. విద్యార్థుల అవసరాలను గుర్తించి, పాఠశాల అభివృద్ధికి సహకరించడం తమ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ %-% "భవిష్యత్ భారతదేశం బలపడాలంటే చిన్న పిల్లలు బలమైన విద్యను సొంతం చేసుకోవాలి. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మా ఆకాంక్ష. ప్రతి చిన్నారికి సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు మా వంతు సహాయం అందిస్తూనే ఉంటాం" అని తెలిపారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. "ఇంతవరకు విద్యార్థులు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు వాటర్ ట్యాంక్ ఏర్పాటు కావడంతో ఆ సమస్య తొలగిపోయింది. అదనంగా విద్యా సామాగ్రి అందించడం పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచుతుంది" అని వారు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ %-% "రాక్ మెన్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. సమాజం నుంచి ఇలాంటి సహకారం లభిస్తే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయి, విద్యార్థుల భవిష్యత్తు వెలుగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పి 4 పథకం ఏపీ. సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం

### నిరుపేదలు లేని సమాజ స్థాపనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 19**



కుప్పానికి సంబంధించి, 250 కుటుంబాలను ఏపీ సీఎం చంద్రబాబు దత్తత తీసుకోవడం పై హర్షం వ్యక్తం చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులునిరుపేదలలేని సమాజ స్థాపనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, సంకల్ప బలానికి నిదర్శనం అన్నారు. పి 4 పథకంలో భాగంగా రాష్ట్ర రాజధాని మంగళగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్న నేపథ్యంలో ఈ శుభ పరిణామం పై ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం హర్ష వ్యక్తం చేశారు. సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు. గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలనే ఆశయంతో తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన పీ-4 కార్యక్రమానికి ప్రవాసాంధ్రులు చేయూతనివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞప్తి అభినందనీయమన్నారు. విదేశాలలోని తెలుగు వారు మాతృభూమి రుణాన్ని తిరిగి చెల్లించడానికి పీ-4 పథకం సబబైనదన్నారు. ఇది పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందని ఆనందం వ్యక్తం చేశారు. సరైన నాయకుని పాలనలో రాష్ట్రం ఎలా ముందుకెళ్లాలో.., ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. తన చేతుల ద్వారా చేసి నిరూపిస్తున్నారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

# ఓట్ చోరీ -అధికార యాత్ర కు.. మద్దతుగా..కాంగ్రెస్ పార్టీ క్యాండిల్ ర్యాలీ




### -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రమేష్ బాబు

**శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (ఆగస్టు 19)**

ఓట్ చోరీ అధికార యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీకి మద్దతుగా.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బి రమేష్ బాబు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ చేపట్టింది. మంగళవారం శ్రీరంగరాజపురం మండల కేంద్రం పుల్లూరు క్రాస్ లో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు తో పాటు, నేతలు కార్యకర్తలతో కలిసి క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాట్లాడుతూ ఇటీవల దేశంలో ఓటు చోరీ చేసి గదినిక్కిన ప్రధాని వెంటనే దిగాలని కాంగ్రెస్ పార్టీ ఖండించింది. అందుకు మేము నియోజకవర్గస్థాయిలో మద్దతుగా సిఇసి తన ఇష్టానుసారంగా.. ఓట్లను చోరీ చేయటం జరుగుతుందన్నారు. అలాగే గత ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ.. ఎలక్షన్ కమిషనర్ సహాయంతో మూడోసారి ప్రధాని చకచకా జరిగిపోయింది అన్నారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి.. ఇండియా కూటమికి నాలుగు శాతం వ్యత్యాసం ఓట్లు తేడా వచ్చిందన్నారు. దాదాపు దేశంలో 67 నియోజకవర్గాల్లో ఎన్నికల కమిషనర్ చాకచక్యంగా ఓటర్లను ఉపయోగించిందన్నారు. అందువల్లనే కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిందని నేడు దేశవ్యాప్తంగా వామపక్షాలు నిరసనలు, ర్యాలీలు చేపట్టడం జరుగుతుందన్నారు. భావి భారత ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ బీహార్ లో ఓటు చోరీ అధికార యాత్ర దిగ్విజయంగా జరుగుతుందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తనదైన రీతిలో ప్రజల్లో దూసుకెళ్లిపోతుందన్నారు. పిసిసి అధ్యక్షుల పిలుపుమేరకు కాంగ్రెస్ శ్రేణులు ముక్తకంఠంతో చీమలదండుగా కలిసి మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో, పంచాయతీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ర్యాలీలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాదముని రెడ్డి, గౌతమ్, జయచంద్ర, గౌతమ్, మండల పార్టీ సీనియర్ నాయకులు మోహన్, నరసింహారెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# క్రీడా సామగ్రి పంపిణీ

**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**



పట్టణంలోని భరద్వాజ తీర్థంలో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. 40 మంది విద్యార్థులకు చెస్, క్యారం బోర్డ్, క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది, సంస్థ సభ్యులు గరికపాటి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్ బాషా, బాబా ఫరీద్, నెల్లూరు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్లను అడ్డుకున్న చింతలపాలెం రైతులు



**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

తుడా సంస్థకు భూముల సేకరణ కోసం వెళ్లిన రెవెన్యూ అధికారులను మంగళవారం ఏర్పేడు మండలం చింతలపాలెం రైతులు అడ్డుకున్నారు. తుడా కోసం పచ్చని పొలాలను తాకట్టు పెట్టొద్దు అంటూ అక్కడి రైతులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తున్న పరిస్థితి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతుల అభిప్రాయం తెలుసుకోకుండా తాము ముందడుగు వేయమంటూనే చింతలపాలెంకు సర్వేయర్లను పంపడంతో అక్కడే ఉన్న రైతులు అడ్డుకున్నారు. పొలాలను ఫోటోలు తీస్తుండగా రైతులు వెంబడించడంతో అక్కడి నుంచి కారులో ఉడాయించారు. దీంతో ఆగ్రహానికి గురైన రైతులు నేరుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తహశీల్దార్ తో వాగ్వాదానికి దిగారు. మా భూములు తుడాకు ఇవ్వమని చెబుతున్నా మళ్లీ ఎందుకు దొంగచాటుగా సర్వేలు చేస్తున్నారని మండలించారు.

# దయానాయుడును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి పట్టణం లోని నాయుడు బిల్డింగ్స్ లమాదవశాత్తు కాలు జారీ పడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న దయానంద్ నాయుడు ను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్,పఠాన్ ఫరీద్,సాధనమున్న రాయల్,బుల్లెట్ జయ శ్యామ్, పులి రామచంద్ర, చిర్రి నాగేశ్వరావు,మధు రెడ్డి,శ్రీనివాసులు జెట్టి, కామీవెంకటేశ్వర్లు,బాల తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి



### ఏర్పేడు సిఐ బి శ్రీకాంత్ రెడ్డి

**స్వర్ణ సాగరం ఏర్పేడుఆగస్టు19 :-**

వినాయక విగ్రహాల ఏర్పాటుకు విగ్రహాలు ఏర్పాటు చేసే గ్రామస్తులు వినాయక కమిటీలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలి అని ఏర్పాటు సీఐ బి శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఏర్పేడు లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వినాయక విగ్రహాల ఏర్పాటుపై పలు సూచనలను ఇచ్చారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఆయా కమిటీలు గ్రామస్తులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవడం వల్ల ప్రతి విగ్రహం ఏర్పాటుకు పోలీసులు నంబర్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటు సమయంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కమిటీలకు ఆయన సూచించారు. విగ్రహాల ఏర్పాటు సమయంలో విద్యుత్ వైర్లకు దగ్గరగా లేకుండా విశాలమైన ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన చెప్పారు. వినాయక చవితి సంబరాలలో ఎలాంటి పరిస్థితుల్లోనూ డీజేకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. డీజే లను అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకున్న ఇతర డాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలపై తప్పనిసరిగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. దీంతోపాటు ఊరేగింపు తేదీ,సమయం కచ్చితంగా పోలీసులకు తెలియపరచడం వల్ల అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వినాయక చవితి పేరుతో చందాలు నిర్బంధంగా వసూలు చేయడం గాని మరి ఏదైనా అల్లర్లకు పాల్పటడడం గానీ చేసినట్లు తమ దృష్టికి వస్తే ఖచ్చితంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు పోలీసుల పర్యవేక్షణలోని ప్రతీ కార్యక్రమం నిర్వహించడం వల్ల శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగదని ఇందుకు ప్రతి పౌరుడు ప్రతి కమిటీ సహ కరించాలని సిఐ బి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా వినాయక చవితిని ఆనం దోత్సాహాల మధ్య ఆధ్యాత్మిక భావంతో పండుగ సంబరాలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# పెట్రోల్ బంక్ తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ రాజేంద్ర పటేల్



**స్వర్ణసాగరం తవణంపల్లె ఆగస్ట్-19**

తవణంపల్లి మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ను జాయింట్ కలెక్టర్ రాజేంద్ర పడేల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బంక్‌లోని రికార్డులు, లైసెన్స్ పత్రాలు, పరిశుభ్రత, పెట్రోలు పంపుల మీటర్లు తదితరాలను శ్రద్ధగా పరిశీలించారు. పెట్రోల్ పంపులు సక్రమంగా పనిచేస్తున్నాయా, వినియోగదారులకు సరైన మోతాదులో ఇంధనం అందుతున్నదా అన్న అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం మాట్లాడిన జాయింట్ కలెక్టర్ రాజేంద్ర పటేల్, "ప్రజలకు మోసం జరగకుండా ఉండేలా బంక్ యాజమాన్యం అన్ని విధాలా నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి. రికార్డులు, లైసెన్సులు, పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు ఉండకూడదు" అని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సుధాకర్, విఆర్ఓ, కార్యదర్శి, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



**స్వర్ణ సాగరం డక్కిలి**

డక్కిలి మండలం ఆల్తూరుపాడు హరిజనవాడకు చెందిన టిడిపి కార్యకర్త అయినటువంటి కటకం మునేశ్వరయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు రేగడంతో ఇంట్లో ఉన్న సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా కాలిపోవడం జరిగిందిఅదృష్టం ఇంట్లో ఎవరూ లేకపోవడం మనుషులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు కటక మునీశ్వరయ్య బీటెక్ చదువుతున్నాడు ఇంట్లో ఉన్న సర్టిఫికెట్లు నగదు ఇంకా విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధం అవడం జరిగింది అన్ని కోల్పోయి కట్టుబట్టలతో ఉన్న బాధితులను గవర్నమెంట్ ఆదుకోవాల్సిందిగా కోరుచున్నాము

స్వర్ణసాగరం



# నారాయణ బస్సు డ్రైవర్ ఓవర్ యాక్షన్



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్సు డ్రైవర్ ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో వీరంగం సృష్టించాడు. బస్సును అడ్డదిడ్డంగా నడిపి ట్రాఫిక్ జామ్ అవ్వడానికి కారణం అయ్యాడు. ఎదురుగా ఆర్టీసీ బస్సు వస్తున్నా అడ్డు తొలగకుండా మీదికి పోనిచ్చాడు. హెవీ వెహికల్ అయిన ఆర్టీసీ బస్సు వెనక్కి వెళ్లే పరిస్థితి లేదనీ, నువ్వే వెనక్కి వెళ్లాలని వారించిన వినలేదు. స్థానికులు, వాహనదారులు వచ్చి అభ్యర్థించినా, హెచ్చరించినా ఏమాత్రం ఖాతరు చేయకుండా అలాగే ఉండిపోయాడు. దీంతో ఆర్టీసీ కూడలిలో నాలుగు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. సుమారు పది నిమిషాల వరకు ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడడంతో వాహనదారులు అపసోపాలు పడ్డారు. చివరకు ఆర్టీసీ డ్రైవర్ బస్సును వెనక్కి తీయడంతో సమస్య సద్దుమణిగింది. కనీసం రోడ్డు నిబంధనలను పట్టించుకోకుండా అతిచేసిన నారాయణ బస్సు డ్రైవర్ పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## శ్రీకాళహస్తిలో బార్లకు నోటిఫికేషన్ జారీ

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

ఏపీ ప్రభుత్వ నూతన బార్ పాలసీ మేరకు శ్రీకాళహస్తిలో 4 బార్లకు నోటిఫికేషన్ విడుదల చేశామని ఎక్సైజ్ శాఖ అధికారిణి లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ కేటగిరీలో 3, గౌడ కమ్యూనిటీకి ఓ బార్ కేటాయిస్తామని చెప్పారు. జనరల్ బార్ కు రూ. 55 లక్షలు, గౌడ కమ్యూనిటీ బార్ కు రూ.27.50 లక్షల లైసెన్స్ ఫీజు ఏడాది గడువులోపు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ పద్ధతుల్లో అప్లై చేసుకోవచ్చని సూచించారు.

# డా షేక్ ఫరీద్ బాబా వారసుడు షేక్ అబ్దుల్ రజాక్ పుట్టిన రోజు పర్వం









రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 19

సేవో పరమ ధర్మం గా ముందుకు సాగుతున్న డాక్టర్ షేక్. ఫరీద్ బాబా స్థాపించిన ఎం ఏ జబ్బార్ ట్రస్ట్ అదినేత మనవడు షేక్ అబ్దుల్ రజాక్ (4) వ జన్మదినాన్నీ కన్నుల పండుగగా డా షేక్ ఫరీద్ బాబా కోటుంబీకులు నిర్వహించారు. డా షేక్ ఫరీద్ బాబా మాట్లాడుతూ తన మార్గంలో తను అనుసరిస్తున్న సేవే పరమ ధర్మం అనే సూక్తితో ఉన్న ఎం ఏ జబ్బార్ ట్రస్ట్ కి వారసుడిగా తన మానవుడు షేక్ అబ్దుల్ రజాక్ జీవన శైలి అనుసరించి జీవనం సాగించాలని ఆ పరమేశ్వరుడిని అల్లాహ్ ని ప్రార్థించి మనసారా ఆశీర్వదిస్తున్నట్టు తెలిపారు. ముందుగా మనవడు షేక్ అబ్దుల్ రజాక్ చేత కేక్ కట్ చేయించి ఇంటిల్లపాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ షేక్ ఫరీద్ బాబా సతీమణి కొడుకు కోడలు పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# రెవిన్యూ భూముల పరిరక్షణ బాధ్యత ప్రతి ఉద్యోగి ధర్మం..



## -తాసిల్దార్ అరుణ కుమారి

పాలసముద్రం (శ్రీ రంగరాజపురం) స్వర్ణ సాగరం: ( ఆగస్టు 19)

ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత ప్రతి ఉద్యోగపై ఉందని తాసిల్దార్ అరుణకుమారి తెలిపారు. మంగళవారం తాసిల్దార్ మండలంలోని ఎస్ కె ఆర్ పురం రెవెన్యూ పరిధిలోని అటవీ భూములను రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం సమీప గ్రామ ప్రజలకు అటవీ ప్రభుత్వ భూములను అక్రమంగా ప్రవేశిస్తే చర్యలు తప్ప ఉన్నారు. రెవెన్యూ సిబ్బంది పరిసర ప్రభుత్వ భూములు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై దేవి, వీఆర్వో, జూనియర్స్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే రాజ్యాధికారం

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

## టిడిపికి బీసీలే వెన్నుముక

చిత్తూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 19

ఐక్యత ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే రాజ్యాధికారం వైపు అడుగులేయగలమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. ఢిల్లీ, తెలంగాణ భవన్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్వహించిన సెమినార్కు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు సహచర ఎంపీలతో కలిసి సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధిక శాతం బీసీలున్నారని గుర్తు చేశారు. అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీల మధ్య లోపించిన అనైక్యత వల్లే ఇప్పటివరకు రాజ్యాధికారం వైపు అడుగులు వేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ఆర్థికంగా వెనుకబాటుకు గురవడం కూడా ప్రధాన కారణం అన్నారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలలో నెలకొన్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకొని.., ఐక్యతను, ఆర్థిక స్వావలంబనను సాధించడం పై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాధికారం వైపు అడుగులేయగలరని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. అదే అంబేద్కర్





కు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఇకపోతే బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు నుంచి ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వరకు అన్ని సామాజిక వర్గాలను ఆదరించి సమ న్యాయం చేశారని.., అదే తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)రాజ్య సభ్యులు బీదా మస్తాన్ రావు,రాజ్య సభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరావు యాదవ్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సొసైటీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసి నా దుగ్గిన శ్రీను

కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఎసిఎస్ ) నూతన అధ్యక్షుడిగా దుగ్గిన శీను ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. కొయ్యలగూడెం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించబడింది. డప్పులు, మేళాలు, సాంస్కృతిక బృందాలు, బైక్ ర్యాలీలతో ఊరంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. రైతులు, యువత, మహిళలు విశేషంగా పాల్గొని దుగ్గిన శీనును అభినందించారు. అనంతరం సభా కార్యక్రమం జరిగింది. కొత్త అధ్యక్షుడు దుగ్గిన శ్రీను ప్రమాణ స్వీకారం అనంతరం మాట్లాడుతూ,రైతు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటానని,పిఎసిఎస్ ను పారదర్శకంగా నడిపిస్తూ ప్రతి రైతు సభ్యుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని,రుణాల పంపిణీ, విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఎలాంటి అవినీతి చోటు చేసుకోకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడారు. రైతు ఆధారంగా నడిచే పిఎసిఎస్ వ్యవస్థ ప్రతి గ్రామానికి అతి ముఖ్యమని, కొత్త అధ్యక్షుడు దుగ్గిన శ్రీను రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. అలాగే, ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే తక్షణమే



పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, బిజెపి మండల ప్రెసిడెంట్ గొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ జ్యేష్ట రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకురాలు గంగిరెడ్ల మేఘాలదేవి, జనసేన సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, మాజీ జెడ్పిటిసి చింతల వెంకటరమణ, టిడిపి మండల నాయకురాలు ఆకుల అరుణ, జనసేన నాయకులు కోన కుమార్ బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మద్దు మోహన్ , దిప్పకాయలపాడు సొసైటీ అధ్యక్షులు యనమద్దుల ప్రసాద్,రామానుజపురం సొసైటీ అధ్యక్షులు కొనే శ్రీనివాస్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘ నాయకులు, సొసైటీ సభ్యులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నేతలు,పాల్గొన్నారు, పట్టణం మొత్తం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతంగా ముగిసింది.

# కేంద్ర ప్రభుత్వాల భీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

## ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సురేష్ బాబు

పూతలపట్టు స్వర్ణ సాగరం నవంబర్ 19

భారత్ ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సేవల విభాగము వారి ఆదేశాల మేరకు భారతీయ స్టేట్ బ్యాంకు వారు కేంద్ర ప్రభుత్వం బీమా పథకాలను జిల్లా గ్రామస్థాయి జన సురక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పూతలపట్టు స్టేట్ బ్యాంక్ శాఖ వారు మండలంలోని కమ్మగుట్టపల్లిలో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ బి ఐ మేనేజర్ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన 436రూపాయలు తెలిస్తే. ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల వరకు భీమ వర్తిస్తుందన్నారు. 18 నుండి 50 సంవత్సరాల వరకు అర్హులన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా రెండు లక్షలు వరకు వచ్చిందన్నారు. 18 నుండి 70 సంవత్సరాలు ఉన్నవారు అర్హులన్నారు. అటల్ పెన్షన్ యోజన 18 నుండి 40 సంవత్సరాలు లోపు అర్హులని వయసును బట్టి ప్రీమియం చెల్లించాలని సంవత్సరాలు దాటిన తర్వాత ఖాతాదారునికి 1000 నుండి 5000 వరకు పెన్షన్ వర్తిస్తుందని తెలిపారు. భారతి స్టేట్ బ్యాంకులో ఖాతాలు ఉన్నవారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చండాలన్నారు. పూర్తి వివరాలు కోసం బ్యాంక్ మేజర్ మేనేజర్ ని కలవచ్చని తెలిపారు. ఖాతాదారులందరూ ఈ పథకాలను ఉపయోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్యామ్ కుమార్. ఎఫ్ ఐ మేనేజర్ నటరాజన్. సి ఎఫ్ ఎల్ కౌన్సిల్ డిరీష. స్టేట్ బ్యాంక్







బిజినెస్ ఫ్యాకల్టీ జై బాబు. బ్యాంకు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు